శివార్పణము



MP
92A

శ్వనాథ సత్యనారాయణ

C1

1

శివార్పణము

(శివాజీ ఆధ్యాత్మిక కథ)

ఛత్రపతి పట్టాభిషేక త్రింశతి వర్షరచనము

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

(రచన 1974 - జూలై)

ప్రకాశకులు :

ఛత్రపతిశివాజీ రాజ్యారోహణ త్రిశతాబ్ది సమితి, ఆంధ్రప్రదేశ్

కేశవ స్మారక విద్యాలయ, నారాయణగుడా

హైదరాబాదు - 500001

ప్రథమ పరిష్కరణ

ఆనంద అధిక భాద్రపదం

1974 సెప్టెంబరు 10

సర్వస్వామ్యములు గ్రంథకర్తవి

ముఖచిత్రం : త్రీ కేతా

ముద్రణ :

భారత ముద్రణాలయం

రామమందిరం వీధి

విజయవాడ - 520002

ప్రతులకు :

1. ప్రకాశకులు
2. కందర్ప రామచంద్రరావు
   కేర్ పోస్టుబాక్సు నం. 363
   విజయవాడ - 520002

వెల : రు 4 లు.

నివేదన

శ్రీ ఛత్రపతి శివాజీ పట్టాభిషేక త్రిశతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా జరుపు కుంటూన్న ఈ తరుణంలో 'శివార్పణము' రచించి, శివాజీ జీవితాన్ని ప్రసన్న రమణీయంగా అక్షరరూపంగా చిత్రించి తెలుగుచదువరుల కిచ్చిన కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారికి నమోవాకములను ఉపాయనంగా త్రిశతి ఉత్సవ సమితిపక్షాన సమర్పించే సదవకాశం మాకు లభించింది.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు అద్యతన భారతీయ సాహిత్యాకాశంలో బ్రాహ్మీమయమూర్తులై ప్రభాసిస్తున్న అద్వితీయ వ్యక్తి. పోని పోకడ లేని, తాకని సాహిత్య ప్రక్రియ మిగలని సాహిత్య క్షేత్ర మూర్ధాభిషిక్తులైన శ్రీ విశ్వనాథవారు, నేటికి మూడువందలేండ్ల పూర్వము జాతిని పునరుజ్వలం చేయ జీవించి, తరించిన శ్రీ శివాజీ చరిత్రను వ్రాయ నూహించడం సహజమే. ఈ రచనకు ఈ ఇరువురి ఆత్మానుసంధాయియైన అనుస్యూతమైన ప్రేరణే కారణ మనిపించడమూ సహజమే. ఒకరు నాటి పరదాస్య, పరధర్మ వలయాంకితులైన ప్రజల నుద్ధరించిన తేజోమూర్తి; ఒకరు శాశ్వత ధర్మానుశాసన ప్రవణమైన సాహిత్య నిర్మాణమూర్తి.

శ్రీ విశ్వనాథవారు ఈ 'శివార్పణము' కావ్యమును ధ్వన్యనుకరణ సమ్రాట్టు లైన శ్రీ నేరెళ్ల వేణుమాధవ్‌గారికి అంకితమొయ సంకల్పించడం యాదృచ్ఛికంగా ఏర్పడడమూ మోదావహమే. శ్రీ వేణుమాధవ్ కాకతీయ రాజధానియైన వరంగల్‌లో జన్మించారు. పట్టభద్రులై, ఉపాధ్యాయులై, శాసనమండలి సభ్యులై జీవన వ్యాసంగం చేస్తూకూడా ధ్వన్యనుకరణను, ఏక, ద్విపాత్రాభినయాన్ని, మిమిక్రీని, వెంట్రిలాక్వీజంను సాధనచేసి వేయిరూపాలతో, వేయి గొంతుకలతో, ఒకేసారి పెక్కుగొంతుకలతో, అనేకభాషలలో అద్భుత రసప్రపంచాన్ని నిర్మించ నేర్చిన కళాతపస్వి. ప్రపంచ సర్వరాజ్య కేంద్రమైన ఐక్యరాజ్య సమితిలోను, వివిధ దేశాల లోను తన ప్రాగల్భ్యాన్ని ప్రకటించి మురిపించిన ప్రతిభాశాలి.

సాహిత్య మూర్ధన్యులు, నాయకులు, నటకులు, సంగీత పారంగతులు వారి వారి ప్రత్యేకతలతో అందరూ ఒక్క శ్రీ వేణుమాధవ్‌లో మనకు దర్శనమివ్వగలగడ మనేది అనితరసాధ్యమైన మహాసాధన.

అట్టివాడు కవి. ఇట్టివాడు కృతిస్వీకర్త. సందర్భం – త్రిశతి ఉత్సవ సంవత్సరం. ఈ మూటికీ చిరంజీవి యశస్సును ప్రాపింపచేయమని, ఈ మహా పర్వానికి అధిష్ఠానమైన పరమాత్మను ప్రార్థిస్తున్నాము.

శ్రీ విశ్వనాథవారు రచించి, శ్రీ వేణుమాధవ్ స్వయంగా అచ్చువేయించి, త్రిశతి ఉత్సవ సమితికి ఈ కృతి ప్రతులను సమర్పించడం మహత్తరమైన విశేషం. వారిరువురికీ త్రిశతి ఉత్సవ సమితి శ్రద్ధాపూర్వకంగా నమస్సుమనాల సమర్పించుకుంటున్నది.

గ్రంథ ప్రచురణలో తమ సహకారాన్ని అందించిన ఆప్తులు శ్రీ కందర్ప రామచంద్రరావు, శ్రీ భండారు సదాశివరావు, డా॥ కోవెల సుప్రసన్నాచార్య, శ్రీ చల్లా సీతారామాంజనేయులు గార్లకు త్రిశతి ఉత్సవ సమితి ధన్యవాదములు చెపుతోంది. ముఖచిత్రాన్ని అందంగా వేసిఇచ్చిన శ్రీ కేతాగారికి, గ్రంథాన్ని ముచ్చటగా ముద్రించిన భారత ముద్రణాలయంవారికి, వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతోంది.

"జయంతితే సుకృతినో రస సిద్ధాః కవీశ్వరాః"

హైదరాబాదు
15-8-74

—ప్రకాశకులు

పీఠిక

కll ఒక కవి యొక కావ్యం బెం
దుకు బ్రాసెనో తెలియఁగలదు తుదియున్ మొదలున్
బ్రకటితముగ నదియే మా
టికి మాటికిఁ జెప్పుచున్క టిప్పణియగుచున్

గీll ఇది చరిత్రకాద యిది వేదధర్మంబు
కలినిఁ గొంతవరకు నిలువఁబెట్ట
నాదితనయ తనదు నంశంబు నొక భక్తు
నందుఁ జేర్చి యాడు నాటకాని

గీll అల శివాజీయు నిజముగా నాత్మయందు
భక్తుడును యోగి, రాజ్యపుంబనియుఁ దల్లు
లిద్దరిది, దుర్గ యచ్చట నిచట జిజియ
విజిత లలితామహాలోక వీరుఁ డతడు

గీll ఆంజనేయుని దూత యన్నట్లుగాగఁ
బ్రీతిని శివాజి రాజ్యనిర్మాతయనుట-
లలిత లలితామహాలోక లాలసా వి
లాస రమ్యపారావార లహరి యతఁడు

శ్రీ విశ్వనాధ సత్యనారాయణ

విజయవాడ 8-8-74

VI

అంకితము

శ్రీ నేరెళ్ల వేణుమాధవునకు

సరస సంగీత సాహిత్య సాధుబుద్ధి
నావలన నంకితంబు పొందంగ బలుపు
తాను నేరెళ్ల వేణుమాధవుఁడు పడియె
నేను నూహించకుండ సరేనటంటి


అనుకృతి పరమేశ్వరుఁ డం
చనిపించుకొనెన్ సమస్తమగు దేశములం
దున, నా కీర్తి చాలక
యనితరకృతిపతి యటన్న యశమునఁ గోర్కిన్

వాగ్దానంబుల సేతయున్ మరియు నా వాగ్దానముల్ తీర్పఁగా
దిగ్దంతుల్ కదలాడునంతపనియై ధీశాంతి నూగాడుచున్
వాగ్దానంబుల నింకఁ జేయననుచున్ వాగ్దానముల్ చేయుచున్
వాగ్దేవీకృప దానితోడ ముగియన్ వార్తాయశోమాత్రమై

ఎవని యదృష్టము వానిది
తవిలి శివాజీయు నంకితంబునకై నా
నవ్య శ్రీహరిలక్ష్మి తనూ
భవ్యఁడగు శ్రీవేణుమాధవంబగు కృతికై

నేనున్నానో లేదో
తానెవ్వడొ లోననుండి తైతక్కాడున్
తాను శివాజీ కృతిపతి
పూనుత శ్రీ వేణుమాధవుని నా యెవఁడో!

— విశ్వనాథ సత్యనారాయణ



కృతికర్త :

కవిసమ్రాట్

శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు

కృతిస్వీకర్త :

ధ్వన్యనుకరణ సమ్రాట్

శ్రీ నేరెళ్ళ వేణుమాధవ్‌గారు

TIIA

శ్రీశైలంబున కప్పుడప్పుడు శివాజీ వచ్చి భక్తిప్రభన్
శ్రీశైల భ్రమరాంబికాంశ యగుటన్ సేవించు నర్పించు నా
శ్రీశైలంబున మల్లికార్జునునకున్ స్వీయంబు రాజ్యార్జనా
వేశంబున్, మరివేఱయోగికి సమర్పించెన్ శివాజ్ఞంబడిన్ 1

ఆతఁడు సమర్థరామదా సన్నవాఁడు
చూడ వేఱొక మల్లికార్జునుఁడు వాని
తోఁ దుకారాం సమాభిఖ్యుతో, నిరంత
భక్తివారాశిలో ముని పారులాడు 2

ఇటు వేదధర్మఘటన
మ్మటు నిత్యధ్యాన శివమతావేశము తా
నటునిటు రెండుగ నడిపిం
చుటగా భ్రమరాంబ చేసె సొంపుగ నతనిన్ 3

చివరిదాఁకను దెలియదు శ్రీ శివాజి
కల్ల భ్రమరాంబ నడిపినయట్లు తన్నుఁ
దెలిసి యాత్మార్పణము చేయవలయునన్న
చికిలి పని, నాపేఁ గత్తి లాగికొని తల్లి ! 4

శ్రీలహరీ పయస్సమభిషేక సుధాకర శీతలాకృతిన్
లీల ననాదియో మొదటిలింగము వెల్వలఁ దోచు గుండియం
బోలిన స్వామి ముద్దులను మూటనుగట్టెడు స్వామి యున్న శ్రీ
శైలము పొల్చు కొల్చికొను సాధులు తాల్చిన బొంకమల్లయై 1

ఆయన మల్లికార్జునుఁడు నాయమయో భ్రమరాంబ, పూవగున్
దోయజనేత్ర భర్తయగుఁ దుమ్మెద యిచ్చట తారుమారుగా
నాయెను జిత్రమైన పురుషాయితమై యిల సృష్టిధర్మముల్
లోయెదలోఁ జరించెడిని లోపలివెల్వలి వెల్గుపిండులై 2

లింగము మూర్తికానిదియు, లింగము మూరితి కల్గినట్టిదిన్,
లింగములేనిచో నవిమలీకృతసృష్టికి దిక్కు శక్తి కా
లింగనభూతమైన శివలింగము శ్రీగిరియందుఁ దోచె మూ
ర్తింగన నల్లనౌచుఁ తన తెల్లని తత్త్వము పేర నూనుచున్ 3

అవి తత్త్వంబులు నగ్నులం, జగతిలోనైనట్టి నానాక్రియా
నివహంబుల్ ఫలముల్ ఘటించుటకునై నిర్వ్యాజ నామంబులుం
దవులన్, రూపములున్ ఘటిల్లఁ, గ్రియ సంధానింప, దైవత్వదీ
ప్తవలెం బొల్చును దేవిగాఁ దొలుత శ్రీ శైలంబునం దొప్పగా 4

దేవీక్షేత్రము శ్రీగిరీంద్రము మొదల్, దీవ్యజ్జగత్పాలనా
భావంబొక్కటి ముగ్ధమూ ర్తి ధరియింపన్ దేవియై పొల్చె, న
చ్చో వేల్మల్ వికృతోహలం జరుగగా, క్షోణిన్ మహాశక్తియై
ప్రావిర్భావము పొందు శిక్ష సెబపుం బాలించు నేకాకృతిన్ ! 5

తల్లియె యూహలో మొదట, దండ్రి యనంతరమందు వచ్చు, నా
తల్లియె శిష్టరక్షణము తాల్చును, దాల్చును దుష్టశిక్షణన్,
నల్లనిసామి తోచె బయినన్ దనలోపలి * చిత్స్వభావసం
పల్లవితాచ్ఛరూప సుకుమారత పంచుచు శిష్టులందునన్ 6

తల్లియుదండ్రి, యచ్చమగు దారి నెబుంగనులేని యట్టిరో
బిల్లల సాకికొంచు నొకవెంబడి నూపిరివోయు మిక్కిలిన్
జెల్లల నీటిలో వదలు జేరి తిమింగలరూపమూని తా
మల్లరిచేయ గొన్ని, మృదుహాసముచేయును తల్లి లాలసన్ 7

కొందలు లేచిపోయి యెటకో అట నెవ్వాడో తండ్రియంచునున్
చిందులుత్రొక్కికొంచు నటశేఖరుసిన్, శశిమూడు, నెర్కన్
ముందటి తల్లిదండ్రులకు బుట్టినవారిని నెట్టజూచుచున్
జందరవందరం జనము చేయుచునుందురు సాపరాధులై 8

శివుడున్ గర్మమొకండు జీవులబడిన్ సృష్టించె, దత్కర్మసం
భవులై కామము క్రోధమున్ మదమునున్ మాత్సర్యమున్ దుష్క్రియా
నివహంబుల్ పొనరింపజేయగ, మదాంధీ భూతులై నట్టి మా
నవు లీరీతి జరింతురన్నది * యచింత్యంబైన వ్యాపారమై 9

6వ పద్యము - * చిత్స్వభావసంపత్ + లలిత = అచ్ఛరూపము = జ్ఞానముయొక్క
స్వభావముయొక్క అధిక్యముచేత నందమైన తెల్లనిమూర్తి

9 .. - * అచింత్యము = ఊహించరానిది

ఇది యీరీతిఁ బొనర్పరన్నయదిపోనీ, యిద్ది యిట్లూహసే
సెద రన్నట్టిదికూడ బుద్ధిపదముం జెందింపరానంత దు
ర్మదులై తల్లియుఁ దండ్రికూడఁ దమ కామాబూని * వర్తించి రే
మొదవన్ మాకును మేముగా నొదవినా మూహింపనం చాడగా 10

కడుఁ గొందంతటి చెప్పరాని దురహంకారంబు, సృష్ట్యాది యొ
క్కఁడె సృష్ట్యంత మొకండె తాను మరి వెన్కఁగాదు ముందున్న దె
క్కుడుగాఁ దాఁ బొనరించుచున్న యది దిక్కున్ మ్రొక్కనున్ లేని యా
పుడమిన్ దాదృశులై నవారల యథా * భోగాలయాభోగమై ! 11

తానంచుఁ దనయంచు దనదు: చుట్టాలంచుఁ
దన పుట్టి నూరంచు, దాని ప్రక్క
యూళ్ళంచు * నాడంచుఁ నురువుగా తన పుట్టు
మతమంచు నదియె ధర్మంబటంచు
మొదలుగాఁ బ్రథమ తాంబూలమ్ము దానికి
* స్వార్థానికై పల్కఁబడికి లొంగి
పై నున్నవారితోఁ బట్టింపు లేదంత
అణగఁద్రొక్కుట క్రింద మణగువారి
మొదటఁ గ్రౌర్యంబు పుట్టి యా పిదప వీరు
పుట్టి రివియన్నియున్ గ్రౌర్యము న్నెఱపఁగ
సాకు లీ జంతువులు మానవాకృతి గని
పుట్టుటే సర్వసృష్టికి మూలకర్మ ! 12

10వ పద్యము . * వర్తించిరే మొదవన్ = వర్తించిరి + ఏము + ఒదవన్;
ఏమొదవన్ = మేము జన్మింపగా; భోగాలయాభోగమై = ఎట్టి భోగము కావలయునో అట్టి భోగముయొక్క ఆలయముయొక్క విస్తారము.

12 .. - * నాకు = ప్రాంతము; స్వార్థానకు; అనవలెనని కొందఱు - ఇది వాడుక;

* విద్ధాత్ముల్ స్వమతం బెఱుంగని మదావేశంబుచేతన్ * మృషా
బుద్ధుల్, క్రౌర్యము రూపముల్, పరమతంబుల్ వ్యర్థమంచున్ * గ్రుధా
బద్ధుల్ వేఱమతస్థులం బొదివిచఱపన్ మోక్షమంచాడుచున్
* హృద్దీహీనులు, సింహముల్, పులులు, వారెట్లైరో యీ మానవుల్! 13

ఒక యాలోచనయున్ విచారణయులే దూహించుటేలేద, యీ
రకయే మామతమే * వరిష్ఠమనుచున్ రాజ్యాలు సిర్మించి, క
త్తికినిన్ మందిబలానికిన్ బలము హత్తింపించుచున్, స్వేంద్రియ
ప్రకరం బెట్టుల సాగునద్దియె మహారాజైన తత్త్వంబుగా! 14

బుద్ధిహీనుల సంఖ్య సమృద్ధిగాగ
నైన యీ సృష్టిగని, చేసినట్టివాడె
బుద్ధిహీనుఁ డన్నట్లుగా భూమి జరుగఁ
దల్లిదండ్రులకే యోర్పు తగ్గుచుండు! 15

అరయగ నెంతసేపటికి స్వార్థము, తిండి, ధనంబు, మోసముల్
బరులకు హాని, శత్రులకుఁ ప్రాణముమీఁదికిఁ దెచ్చుచున్కగా
జరుగఁగఁ జూచిచూచి యిది సర్వమునున్ మితిమీరిపోవఁగా
హరియు హరుండు శక్తి తమ యాత్మలయందున సైపజాలరున్ 16

నలుబదియేబదేండ్ల పయినన్ సరిలేనిపటుత్వ రేఖగా
వెలసిన మానవావళియు, వేయివిధంబుల దుడగాలమూ
కలుగను సిద్ధమై, మరియుఁ గట్టిదిమూకలు వారివెంట నీ
యిలయుఁ బరంపరాహతము నేమియుఁ జేయగలేని శక్తియై! 17

13వ పద్యము - * విద్ధాత్ములు = పెబ్బతిన్న ఆత్మలుకలవారు; అవివేకులు
.. - * మృషాబుద్ధులు - అబద్ధమైన బుద్ధులు కలవారు; * క్రుధా - క్రోధము.
.. - * హృద్దీహీనులు = హృదయము బుద్ధియులేనివారు;
14 . - * వరిష్ఠము = అన్నిటికంటె గొప్పది

మృత్యు, వసేక రోగములు, మేదినికంపము, ఝంఝు లగ్నులున్
* గత్యనురోధమున్ తినను గన్పడరాని దరిద్రతన్, క్రుధా
భృత్యులు లెక్కసేయ, * రవిభీతులు నీతులు మాని * సాధులో
కాత్యయమైన రాజ్యములునా ప్రభుసంతతి భృత్యజంతువుల్ 18
హింసంజేయుట యొక్క విద్యయయి, యందెన్నేని నేర్పుల్ మహా
మాంసాహారులు శిక్షనేరని ప్రభుల్, మత్తిల్లు తద్భృత్యులున్,
సంసారమ్ములసేత దుర్భటముగా, సాధుల్ సదా భీతులై,
ధ్వంసంబై చను నాత్మవస్తువయి, క్రోధంబొక్కడే నిత్యమై 19
మతభేదంబులు, వర్ణభేదములు, చఁపం గత్తులున్, రాజకీ
యత ప్రాధాన్యము, పక్షముల్ బలిసి, విద్యల్ లేవు, న్యాయంబు లే,
దతివాదంబులు, * పెల్లుత్రాగుడులు మర్యాదాస్వరూపంబుగా
మతియున్ ధర్మము శాంతి న్యాయము * వచోమాత్రంబుగా నేల్బడై 20
ఏ తెల్వియోలేక యింతటి పదకంబు
వెక్కు దీపించెడు పృధ్వి యుండ
దెప్పటికప్పుడు మృతిపొందుచున్నట్టి
మానవులా * తెల్వి మాట కారు
వట్టి చైతన్యమా పరమవివేకంబు
మొగి దానికిని ముక్కుమొగము లేవు
నా తెల్వి దైవమంచాడగా బంచభూ
తమ్ము లేర్పరచు రూపమ్ము వలయు
భూతములతోడ నింద్రియమ్ములు ఘటిల్లు
ఆ తెలివి యచ్చముగ గల్గి భూతజాత
మైన రూపాదులను గల్గినట్టివాడు
పుడమి నటువంటివాడు దేవుడుగ వలయు ! 21

18వ పద్యము - * గత్యనురోధము = జరుగకుండ చేయుట * అవిభీతులు = భయములేనివారు
,, - * సాధులోకాత్యయము = సజ్జనుల నాశనము
20 ,, - * పెల్లుత్రాగుడులు మర్యాదాస్వరూపంబుగా = త్రాగుటయే మర్యాద;
,, * వచోమాత్రంబుగా = ధర్మము, శాంతి, న్యాయము ఈ మాటలు చెప్పుచునేయుందురు
21 ,, - * తెల్విమాట కారు = మృత్యువున్నదన్న తెలివి వట్టించుకొనరు.

ఆదియు నంతమున్ దెలియనట్టిది కాల, మనంతకాల సం
పాదితమైన యే తపమొ పంటకుఁదెచ్చినవారు, ధాత్రి సం
పాదనకోసమై వ్రతము పట్టినవారును, వారు దైవముల్ –
మేదిని వారు నడ్పుదురు మేలుగ నల్వురు నొక్క తత్త్వమై 22

దేవుఁడటన్న నా తెలివి, దేవుడొకండును కాదు శక్తియున్,
దేవుడటంచుఁ జెప్పదగుఁ దెల్వినమస్తము గల్గి లోకం
బావిభవంబు భూజనుల సాకుట యేలుట పుణ్యపాపముల్
దేవియె మూర్తిఁ దాల్చినది దేవతలందటి కంటె ముందుగా 23

మనుజుల కొక్కమూర్తి యిది, మానని తెల్వికి వేయిమూర్తు, లీ
తనువు మదీయమన్నఁబది తాల్చిన మోహముతో నరుండు తా
నును, తెలివై యనంతమగు నూతన శక్తులు తాల్చు దైవమం
దినయది పంచభూతములు తెచ్చిన దేహముకాక నిత్యమై ! 24

తానే మూలము పంచభూతములకున్, దాఁ పంచభూతాల త
త్త్వానం దాల్చిన మూర్తి స్థూలమగు భూతశ్రేణికిం దోచ, దె
ట్లైనం దైవమొకండె, ఆ యొకడు నానాతత్త్వ మొక్కండు లో
కానన్ భిన్నజనంబు భిన్నములుగాఁ గల్పించుకొన్నట్టివై 25

ఈ సృష్టింగల సర్వ జంతువులలో నీ మానవుల్ తీవ్రమే
ధాసంపన్నులు, నూహచేయగలరున్, ధర్మాత్ములున్, బోధవి
ద్యాసంపాదన కర్హులంచు, నవ చైతన్యంబు మేల్కొల్పి * సం
ధాసంవిత్తును బొందగల్గుటకు వేదాల్నిత్యముల్ చేయుచున్ 26

బహుకల్పంబులు వేదముల్ నిలుచు, తద్భవ్యార్థమార్గంబునన్
విహరింపన్, బలుజన్నముల్ నెఱపి హృద్వీథిన్ జిరస్థాయిగా
గ్రహియింపం, బరమార్థమున్ పరమమోక్షప్రాప్తి కల్గున్ * ధరా
విహరద్బుద్ధికి ముక్తి గల్గుట వృథావేశంబు వాచాలతల్ 27

26వ పద్యము - * సంధాసంవిత్తు = జ్ఞానము వరుసగా ప్రవహించుట

27 ,, - * ధరావిహరద్బుద్ధి = ఈ భూమియందే విహరించు బుద్ధికలవాడు

పృథ్విలో నెంతవరకు లాభించు నంత
వరకు జనములు నమ్మి దైవంబు. మనసు
నదుపులో(బెట్టలేని, యా యదుపు నెఱుగ
నట్టివారికి మతమిది వట్టిమాట! 28

రాజొక్కడే తాను రాజ్యంబుచేయునా
సకల విద్యాసమజ్ఞాపయోధి
యైనను, వేలపై నధికారు లుందురు
వేనికి వాడె రాజైనవాడు

రాజాజ్ఞ నిత్య నిర్వహణంబు చేయుచు(
దన యధికారంబు చనినవట్టు,
రాజు తా గ్రీడాపరాయణుండైనచో
నా ప్రతినిధులు రాజంతవారు 29

ఇచట(లోకంబెట్టులో అచట సృష్టి
పాలనా చక్రమట్టులౌ; ప్రభువొకండె
దైవమొక్కండె వాడు చైతన్యమైన
దైవమగు సర్వమైన చైతన్యమూర్తి

ఏలగ ధాత్రి రాజొకడొ యెవ్వరొ కొందఱొ, ముఖ్యమీ ధరా
పాలన మట్టి కార్యమున(బర్వతరాజ కుమార్తె యోర్తు; త
ద్పాలన మాచరించెదరు పంచుక మువ్వురు మూర్తులున్ - ద్రయీ
పాలనక ర్తలై, బహుతపః పరిపాలిత నిత్యమూర్తులై 30

తన కంటిచూపు దాటనిమేర దవ్వున
స్పష్టంబుగాగ(గన్పడదు నీకు
ఇంక నే చోట్లొ యూహింతు వున్నవటంచు(
దనయూహయును నది దాటిపోదు

స్థూలభూతమయంబు చూడగావచ్చును
సూక్ష్మభూతమయంబు చూడరాదు
ఊహించుటయు(గూడ నొక చూచుటే గదా
స్థూల మూహించెడు చూడ్క నీది 31

అల్ల పంచేంద్రియములకు నందరాని
వెన్ని లోకంబులైన నూహింపవచ్చు
నేది యుందదో దాని నూహించుటెట్లు
అద్ది యూహింపబడఁ నున్నదన్నమాట 31

గోలోకంబని యొక్కడున్నది యటన్ గోపాలకృష్ణుండు, లీ
లాలావణ్యపయోధి, వేణుకృతహేలాగాన సంసారి, దా
రాలోకంబుల పాలనంబు జరుపున్ రాజీవనేత్రుండు నా
గోలోకంబున, గోవుజాతి నిచటన్ క్షోణీస్థలిన్ బంపుచున్ 32

ఒనరఁగ నేమహానునెడ నూనినవాని ఫలంబుగల్గ నే
ర్చిన దగు శక్తిచేతను, నదృష్టము చేతను, నిష్టచేత, నా
తన జనియించు కర్మవశతన్ ఫలియించును మంత్రరాజి బ్రా
హ్మణుని వశంబునండె నియమంబుగ దైవము చేసె సృష్టిలో ! 33

అతడు పటిన బంగారమగును, మటియు
వాడు లోకాన నెందుకు పనికిరాడు
మంత్ర మారీతిగాగ బ్రాహ్మణుని వశము
గాగఁ బ్రాహ్మణుఁ డెంతటి * కలుచయైన 34

మనుజుని బుద్ధి కందనివి క్ష్మాస్థలియందునఁ గొన్ని యున్న, వా
మనుజుని బుద్ధి కందనివి మాకును లేవనలేవు, దానఁ బొం
దనగు ఫలాని కీవు చెడినాడవు, గర్వముచేత వాని నా
శన మొనరింప నెత్తెదవు, సాకగఁ జంపను గర్త వీవటే 35

ఏ రాజ్యంబును సార్వభౌమతయుఁ దానే మూఁడువందల్ సమ
గా రాజిల్లెనొ, దాని కాలమయిపోగా సర్వనాశం బగున్,
ధారా ధర్మముతోడి నిత్యమగు చైతన్యంబులేకుండ సం
హారంబుం బొనరింతుమన్న జనులం దా దైవమున్ గ్రోధియై 36

34వ పద్యము - * కలుచ — దోషము; (దోషము కలవాడని యర్థము)

తా నవతరింపవచ్చును
మానవులం దంశచేత మసలను వచ్చున్
పూని శివాజీని తనం
శానం భ్రమరాంబ చేసే జనియింపంగన్ 37

నేలన్ జీవులు ముక్తిపొందుటకునై నిర్మించె దైవంబు వే
దాలన్ గోవుల బ్రాహ్మణావలి, జనుల్ తన్నిత్య వైరంబుగా
గ్రాలన్ సాగిన యంతవట్టుగను సాగంజూచి, యేనాడొ యెం
దో లాభంబిక లేదటన్న యెడ, జేయున్ వైరి సంహారమున్ 38

క్షోజీదేవుల హింసయైనను సహించున్ దైవమెంతైన సుం
తేనిన్ దాను సహింపరానిదియ గోహింసన్ యదుస్వామి * సా
మేనం దాల్చిన కాకలీమధుర వంశీరావ పుంమూర్తి * దీ
క్ష నీరంధ్ర మనోజ్ఞ గానలహరీ సాక్షాత్పయోరాశియై 39

బ్రాహ్మణకులంబులో గర్మరహితులగుచు
మ్లేచ్ఛులం బోలి యెందఱు లేరు జనులు
నోరువాయియు లేక * తనూవహ న్ని
గూఢ భారతధర్మంబు గోవుకాని 40

గోక్షీరంబులు యజ్ఞహవ్యములకౌ, కూలంకషంబైన శాం
తి క్షేమంబులు దేహరక్తమున నందించున్, నిజంబెన్న శాం
తి క్షేమంబులె సర్వవేదమత, మర్థిన్ గోవు తన్మూలమై
మోక్షధ్వంబున బోయు బాల్పెరుగు దన్మూత్రంబె పూతంబగున్ 41

39వ పద్యము - * సామేనం = సగము శరీరములో; వంశీరావ పుంమూర్తి = వేణు గానమే పురుషాకారముగా నున్నవాడు.

,, * దీక్ష + నీరంధ్ర మనోజ్ఞగాన లహరీ = పట్టుదలతో ది చిక్కనైన ఆనందము కలిగించు సంగీత ప్రవాహము.

40వ పద్యము - * తనూవహన్నిగూఢ భారత ధర్మంబు = శరీరముచేత ధరించుచున్న రహస్యమైన భారతీయమైన ధర్మము గలది.

ఇప్పటికి మూఁడువందల యేండ్లక్రింద
నల బిజాపూరులోన బ్రాహ్మణుఁ డొకండు
గోవు రాజవీధిని తోలికొంచుఁ బోవు;
బలిసి నావును గని తురుష్కులు ముతాయు 42

కంసుండే నయమన్నయట్టిరు తురుష్కశ్రేణి. భూదేవ గో
హింసా బద్ధమతుల్ నిరంతరము తామే రాజులై బిట్టు సో
హం సుల్తానులు, వారిపై నిలుచు రాజ్యం, బండుచేఁ బచ్చిగో
మాంసంబుం దిననెంచి బ్రాహ్మణుని 'బద్మాష్ పో' యటంచాడుచున్ 43

కోలుకొక్కెరగాఁ బడగొట్టి యావు
గాళ్ళు మెడ కొందఅల గట్టిగాను బూన
కడుబలిష్ఠు డొక్కఁడు గోపుమెడ నరుకగ
క్రొత్త వాడి పట్టాకత్తి యెత్తినాడు 44

ఎత్తిన చేయి యెత్తినటులే నరుకంబడియెన్ హఠాత్తుగా
నెత్తురు చిమ్మ గ్రోవులుగ, నివ్వెఱపోయి జనంబు చూడగన్
మత్త తురుష్క లాస్యముల మండిన కోపము, మారుచున్, భయం
బొత్తిన కన్నులం గనుచునుండిరి యబ్బురమైన గుండెలన్ 45

నరకినవానియొక్క నయనంబులు వహ్నులు నగ్గిమంటలున్
నరకినవాని కత్తి గరుడాపరిదూరము పాపనాల్కయున్
నరకినవాడు నిల్చుట కనన్ గడితేరిన కత్తివిద్ది నే
ర్పరి యనిపించుఁ బా నడుగువై చెడి వైఖరి కొత్త కొగ్గుచున్ 46

చూడంజూడఁ బదేండ్ల బాలుఁ డనిపించున్, బాలుడయ్యున్ * సమి
త్క్రీడా బంధుర మూర్తి వోలిక భుజారేఖా * యసస్తంభముల్
గా * డాకొన్న వయస్సు పొట్టితనముంగా, వారు గోవున్ వెసన్
వీడన్, నిల్చిన గోవు మైదులుపుకోన్ విచ్చెన్ ధరాధూమముల్ 47

47వ పద్యము - * సమిత్క్రీడ = యుద్ధక్రీడ; అయసస్తంభము = ఇనుప సంభము;
డాకొన్న = దాచికొన్న.

వానికిఁ దోడుగ నిద్దఱు
సైనికు లున్నారు దుష్టజనముల భీతి
స్థానము రెట్టింపౌటకుఁ
బూని తదాయువులు కొంత పొడిగించుటకున్ 48

తాను తురుష్కుఁడయ్యు విమతస్థుల సైన్యము లేక కాదు సు
ల్తానయికూడ సైనిక బలంబుల సంఖ్యకు హిందుజాతి సే
నానులు కూడ నుందురు, ఘనంబుగ వారలలోన నొక్క సే
నాని కుమారుఁడీతఁడయినన్ * బడి సైనికులుంట కల్గెడిన్ 49

తా నిట్లాడెను బాలవీరుడు, సముద్యత్రోష్ణతామ్రాక్షుఁడై,
'తానయ్యో నడివీధి, గో వతనిదిన్, దొరుషుల్కై నంతమా
త్రానన్ వేఱమతస్థులన్న యదియుఁ ధర్మంబు పాలింపరే
పోనీ యుద్ధపువేళలఁ జరుగెడింబో యిట్టి వెన్నైననున్ 50

'సైనికు లుండిరంచు నొక సాహస మూనరు మీరు, లేనిచో
నా నెఱకత్తికిఁ బలియునాఁ బొనరించెడివాఁడ మిమ్ము, నే
నైనను బాలకుండనని యాడకు, డేను విచిత్ర ఖడ్గవి
ద్యానిపుణుండ, మీరు శతమైనను చాలరు నాదు కత్తికిన్ 51

'గోవధ నిట్లు చేయఁదలకొంటకు మీకును రెండు కారణా,
లావల గోవుమాంసము మహారుచి మీకును, దానికంటెనున్
దైవము గోవు భారతమతస్థుల, కిందఱు హైందవుల్ కనన్
గోవధచేఁత కాని కొనగోటికినైనను వారు కారనన్ 52

'భారతజాతియందు నతిబంధుర శౌర్య రమావిధాతలున్
లేరనుకొందురా! కరుణలేద యుమాపతి కంతెకాని, నా
పేరు శివాజి జ్ఞాపకము పెట్టుకొనుం డిదియేమిచేతనో
* కారణజన్ముఁడేను మిముఁ గత్తికిఁ గండగఁ జీల్తు నందఱన్' 53

49వ పద్యము - * పడి = వెంట

53 .. - * ఇది శివాజీ హఠాత్తుగానన్నమాట; దేవి యనిపించినది.

ఈ వా ర్త బిజాపూరున
కోవెలలు మసీదు లంటుకొన్నట్లయ్యెన్ !
భావించి శివాజీ పిత
నావల సుల్తా నిదేమిటని యడుగంగా 54

తికమకయై శివాజిపిత, తెప్పిరి 'వానికి నాలు వత్సరాల్,
కొకిబికి యేమిమాట, యిదిగో పులియన్న నదేను తోక, మీ
దుకడకుఁ దెల్తు బాలకుని, దుష్టుల కల్పన మీ కెఱుంగనౌ
నొక పసివానికిఁ నరుక నొక్కఁ కసాయికరంబు సాధ్యమా ?' 55

అనుచు షహాజీ తురకల
కును హిందువులన్నఁజాలు కుహనాబహు క
ల్పనలకునని మది నెంచుచుఁ
తన కొడుకును దేఁ దలంచి దర్బారునకున్ 56

ఇంటికిఁబోయి బాలుఁగని, యెండిన నెత్తురుక త్తి చూచుచున్,
గంటికివచ్చు కోపమును గప్పుఁగ మెప్పును నక్కఁజఁబు, నీ
చంటియతండు హిందువుల శౌర్యము సాహస ధీ స్వతంత్రతల్
పఁటకు తేనుజాలి ధరపై నవతారము తాల్చెనం చెదన్ 57

షహజీ ప్రథమభార్య విహరన్మహా * భార
తీయ సంస్కార * సాధిష్ఠమూ ర్తి
జిజియా మరిన్ శివాజీమాత యచ్చట
యామెకుఁ దురకలు హైందవులనఁ
బూచికపుల్లగాఁ జూచుట యాచార
హతియును నువ్వుగింజంత పడదు !
నామెతోఁ బడలేక యతడు రెండవపెండ్లి
చేసికొనెన్, శివాజీ జిజియకుఁ
బుట్టె, రెండవయామెయుఁ బోరుపెట్టెఁ;
షహజి, జిజియా శివాజీలఁ జాలదవ్వు
నంగలట్టిదౌ జాగీరునఁ గుమారు
వెంటఁ దల్లిని గూర్చి పంపించినాడు 58

58వ వద్యము - * విహరత్ = విహరించుచున్న; * సాధిష్ఠ = మిక్కిలి సాధువైన

భాండదేవుండన్న క్ష్మాసురుం డొక్కఁడు
వరలు నచ్చో వృద్ధపండితుండు
జిజియాను జదివించెఁ జిన్నప్ప డాయన
చెప్పు విద్దియ శివాజీకిఁగూడ
తురకలవద్ద నుద్యోగంబు తనకును
సేనాని కాదది చిన్నపదవి
చూచుచుఁ జూచుచు సొమ్మి నుద్యోగంబు
వదలికోలేనట్టివాడు షహజి
ఒగి శివాజీని దా వీడియుండలేడు
[1] నెడఁదలో నిదమిత్థమం చెఱుగరాని
దేదియో చెప్పుచున్నది 'యితని వీడు
వీడు'మని, తల్లిసుతులఁ బంపించినాడు 59

బహుదినాలైనది పసివానిని శివాజిఁ
జూచి వైదికధర్మసుందరమతి
జిజియానుగూడఁ జూచి మరెన్నోనాళ్ళయ్యెఁ
బుత్త్రి నాయమ బిజాపురమునకును
రమ్మంచును షహాజి కమ్మ వ్రాయించినఁ
దండ్రికిఁ జూపింపఁ దనయుఁ దెచ్చె
తురకయిల్లన్నట్లు తోచిన జిజియాయుఁ
బుణ్యాహవాచనంబు జరిపించి

వంటయిల్లు శుభ్రపరచి స్నానముచేసి
యమ్మవారి విగ్రహంబు పెట్టి
మరియుఁ బ్రార్థనలును మంత్రంబులును వంట
చేసి పతికిఁ బెట్టె శిశువునకును 60

5వ పద్యము 1 - భ్రమరాంబాదేవి షహజీ ఆత్మలో నాడుచు నిట్లన్నదని యర్థము.

కొడుకును దొడపైనఁ గూర్చుండమని పిల్వ
గా షహాజీ, శివాజీ షడంగ
వినతుఁడై చేతులు పెట్టి ఫాలంబునఁ
గన్నులఁ గన్నీరుగా నిలచుచు,
మనసులో మూహ చెప్పనులేని 'దశరథ
రాజు పుత్త్రుండగు రామచంద్రు
సరణిని బితృవాక్య పరిపాలనమ్ము * షా
హాజీయుడైన శివాజి నేను
జేయుదు' ననంగ నక్కునఁ జేర్చి కొడుకు
కన్నులందున జొటజొట కార్చి నీరు
ఆత్మజుని మోమునందు ముద్దాడి యాడి
దీనవదనుండు *పరనిర్వృతిం భజించె. 61

జిజియా పతిం జూచి 'శివునకును పురాణ
ముల కఫల్ కరతలామలకము'లన
'భారతంబున నీకుఁ బరమమౌ నిష్టంబు
దేనియం'దని శివాజీని నడుగ
తండ్రి, యిట్లనె బిడ్డ, 'తరుణిని నేకవ
స్త్రను ద్రౌపదిని నిండుసభను వలువ
లను నూడ్చు దుశ్శాసనుని బొమ్మ ఫెళ్ళున
గోళ్ళను జీల్చి యకుంఠితముగ

నల్ల త్రావిన వాయునందనుడు నాకు
నచ్చినా'దన కన్నులు విచ్చి తండ్రి
'గోళ్ళుల హిరణ్యకశిపుని గుండె ద్రవ్చి
నదియొ'యనఁ దండ్రి, కొడుకు తా నదియు ననియె 62

61వ పద్యము - * షాహాజీయుడు = షహాజీకొడుకు;
పరనిర్వృతి = బ్రహ్మానందము
62వ పద్యము - * నల్ల = నెత్తురు

జిజియాయు వాఁకిటఁ జిఱుముగ్గుల నమర్చి
ముత్యాలు కుప్పలు పోసినట్లు
ద్వారబంధములందుఁ దోరణాల్కట్టును
* కంధిపుత్రికకు స్వాగతమునట్లు
మలుసంజలో నెఱ్ఱ మలుపుతిర్గినయప్డు
వయసుమళ్ళిన * తమ్మివలపుకాడు
మడికట్టికొని స్వామి గుడికిఁ బోవును బూల
బుట్ట హస్తంబునఁ బట్టికొంచు
మొగమునను నెఱ్ఱకుంకుమబొట్టు పెట్టు
చేతులందున మెడ గందపూత వెలయ
గాళ్ళ పారాణి పుడమికిఁ గాంతి నమ్మ
గుబ్బు తురకలగమి కన్ను లెఱ్ఱవడగ(1) 63

ఈ సందర్భమునన్ శివాజియును గోహింసావధం బాపెఁ, *బ
క్కాసంసర్గముగాఁ గనంబడి తురుష్కశ్రేణి గగ్గోలుగా,
ఆసల్ చావని భారతీయ మతమర్యాదా పయోధుల్ శివా
జీ సాక్షాచ్ఛివుడంచు నాడిరి మతిశ్రీ పుల్కలై మొల్కలై 64

[1]తన తల్లిప్రక్క నిలఁబడి
వనితాకృతి పూని దైవభావమ్మెదో
తన యెదఁద శివాజీకిని
కనిపించినయట్లు లీలగా నగుచుండున్ 65

63వ పద్యము - * కంధిపుత్రిక = లక్ష్మీదేవి;
తమ్మివలపుకాడు = సూర్యుఁడు.

64వ పద్యము - * ఒక్కాసంసర్గముగా = ఒక గూడుపుఠాణిగా;
1 ఇది శివాజీకి మొదటిసారి తనయంశ తెలిసికొనుట.



శివనేర్దుర్గపతిత్వ మెప్పుడు షహాజీదే, శివాజీన్ దనూ
భవునిం బెండ్లము(బూర్వమట్లె మరలన్ బంపించె నచ్చోటికిన్,
తవులన్ భీతియు నేమిచేసెదరొ యీ తొరుష్కులంచున్, దనూ
భవునిన్ గొండలనున్న బాలకుని వీర్పట్టించుకోరంచునున్ 1

ఆ శివనేరుదుర్గమున నన్నియు కాళ్కును అప్పలున్, మరె
న్నో శతముల్ సమల్ తురక లూరక దోచిరి మండ(బెట్టినా,
రా శివనేరు ప్రాంతముల నాటవికుల్ మరి పార్వతేయులై
దేశము కావటన్నది స్థితింబడియుండె(బ్రదేశమంతయున్ 2

తన యిల్లు స్మశానంబై
నను నొక్కడు జనుడు నచటునం జచ్చును, గా
వున(గొందఱు జనులచట శి
వనేరునందే వసించువారుండి రహో ! 3

తనయాడై చను పార్వతేయులు వసీస్థానీయులందున్ శివా
జి నృపుండై కడులోతువాగులు వసీసీమల్ ధరాభృచ్ఛిఖల్
తనకున్ నేరనిచోటులేక తిరుగున్, తానై సమస్తంబు నం
దున రాజై చను, సర్వవృక్షములయందున్ దీగలన్నింటనున్ 4

తనకు లొంగని శత్రువును ద్రాటితోఁ బోలె
నీ తీగతో బిగియించవచ్చు
దుర్జనుడైనట్టి ద్రోహి నీ గుహలోనఁ
దెలియరాకుండ బంధింపవచ్చు
బ్రదుకగా రానట్టి పాలసు నీ వాగు
మొగ సుడిగుండాన ముంచవచ్చు
ఒక సమర్థుని బుద్ధి వికసింపఁజేసి
యీ చిట్టికోటకుఁ బతి చేయవచ్చు
పాడుపడిపోయెనన్నవి, పనికిరాని
వన్నయవి, రాళ్లప్రోవులో యన్నయవియు,
బాగుచేయించి కోటల పగిదిఁ జేసె
దుర్గములటన్న భావము తోచకుండ 5

ఒక్క చెట్టుంగొమ్మ నెక్కి కూయును బారి
పోవు పిట్టల నల్లె పోయిపట్టు
ఒక దుప్పి బెదరించుఁ జకితమై యది పర్వ
ముందున కేగి కొమ్ములు బిగించు
క్రూరజంతుల రెచ్చఁగొట్టి మీదికిరాగ
నోళ్ళలోపలఁ బిడికిళ్లఁ బొడుచు
మూపున దండ మొమ్మలపైనఁ గొండ రా
ళ్లను బిట్టు త్రోయించుకొని విదల్చు
ఎన్నివిధముల మృత్యువై యేగుదెంచు
నన్నివిధముల మృత్యువు నదుపుపెట్టుఁ
దురక లరుదెంచిరేనియు దోచికొనఁగ
జనులకును నేర్పుఁ దప్పించుకొను విధాలు 6

పదునారో పదియేడో వర్షముల యీ బాలుండు చిత్రంబుగా
నదుపుంబెట్టు జనంబు, వృత్తి యిదియం చావంతయున్ లేదు, నీ
రదమన్నట్లుగఁ బేదవారి కుపకారంబెంతో వర్షించుఁ, దా
నది శిక్షించును దుష్టకృత్యములు రాజా యన్నయ ట్లొప్పెడున్ 7

ఇతని యనుయాయు లెందఱో యెవ్వరెవ్వ
రెచట నెచ్చట నుండిరో యెఱుఁగరాదు
కటికరొ ట్టెలు తినుఁ దల్లికడను గురుని
ముందు సాయంతనంబులయందుఁ జదువు 8

తానాజీయని యొక్కఁడుండె నసివిద్యామర్మవిజ్ఞాత, వ
క్షో నిర్వ్యాజ మహాద్రి, బాహుబలదక్షుండున్, శివాజీ స్వఖ
డ్గానం బుట్టిన యింక నొక్కఁడగు ఖడ్గం, బివ్విరెండున్ బ్రతి
జ్ఞా నిర్వ్యూఢములయ్యె వేదమత రాజ్యంబుం బ్రతిష్ఠింపగన్ 9

ఈ రహస్యంబు మువ్వురకే తెలియును
ప్రథముడు శివాజి, రెండవవాడు ఖడ్గ
మైన తానాజి, వేదరహస్యమూ ర్తి
పాలనము చేసెడి జిజియాబాయి మూడు 10

తోరణయన్న పేరుగల దుర్గము గల్గును దాని యున్కియున్
జోరున వానలుంగురియఁ జొప్పడ నెప్పుడు లోని సైన్యమున్
వారక చేర్చి మూణ్ణెలల భత్యము లోన వసింతురున్ నిరా
ధారులు లోనికిన్ బయలి ధాత్రికినిం దెగఁ డ్రెంపులన్నటుల్ 11

ఆకాశమని యున్నదా యందు నున్నచో
నిఱుకు మొయిళ్లుల యిల్లుగాని
దిక్కులియ్యవియంచుఁ దెలియునా తెలియుచో
వానధారల పెద్ద పంజరంబు
ధాత్రియంచట నున్నదా యున్నచో నది
లేబరంపెట్టు పెనూబికాని
వెలుతురటంచందు వెలయునా వెలయుచో
వెలయు నన్నది చీకటుల గుడారు
పగలును రాత్రులును భేదపరచరాదు
పరగ దీపమ్ములున్నంతవరకుఁ బగలు
నిదురపట్టినయంతన నిశ చమువుకు
తోరణంబైన దుర్గంబు తోరణంబు 12

కోటతలుపు తీసియునికి
కోటతలుపుయొక్క తెఱచికోలును నొకటే
కోటకుఁ గావలి యెందుకు
కోటయు నా మూడునెలలు కోటయె కామిన్ 13

సర్వభూతమ్ముల కెది నిశాసమయము
నపుడు మేల్కొనియుండు సంయమి శివాజి
యెల్లవేళల మేల్కొనియే చరించు
ననుచరులతోడి నిత్యసంయమి యతండు 14

ఎప్పుడొ వానలున్ వెలిసె నెప్పుడొ ధారుణి యెండి * చారులై
చప్పుడు కల్గె నచ్చట బిజాపురిలోన శివాజిచేతిలో
నప్పనమయ్యెఁ దోరణమటంచు, నవాబు సభాస్థలంబునన్
రొప్పుచుఁ గూరుచుండిరి తురుష్కులు కోపకషాయితాక్షులై 15

బహుచర్చానంతరమున
షహాజి శివజీకిఁ దనకు సంబంధము 'నో'
నహి'యనఁ దురుష్కులందఱు
షహజీ కొడుకునకు వ్రాయసల్పిరి లేఖన్ 16

వ్రాసినయట్టి లేఖకు జవాబు నవాబున కంపెఁబో శివా
జీ 'సరదారుఁ డేను; తమి చిత్తము మెచ్చగఁ జేసితిన్; * నభో
మాసము నాది తోరణము మానవసాధ్యము కాదునా సునా
యాసము నాకు వర్షములయందుననైనఁ ద్వదాజ్ఞ యొప్పఁగా 17

ఒక్కని జంపలేదు, మతియొక్క లతాంగికి మానభంగమున్
జిక్కినటంచు నెవ్వడును జేయడు, నిద్దుర పోవుచుందురా
మ్రుక్కడిమూక నే నిదుర పోవనునాన్ భవదీయమాజ్ఞ లా
నిక్కడ నిద్రపోదనుట యెవ్వనివో నయహీను మాటలా? 18

15వ పద్యము * చారులు = వార్తలు తెచ్చువారు
17వ పద్యము * నభోమాసము నాది = శ్రావణమాసము మొదలు

ఈళ్లం దోచును రాజుకప్పమునకై, యూళ్లన్నియుం బాడ్వడన్
కళ్లమ్ముల్, సమయాన బోయి నృపుభాగంబుం గొనం, డింట వే
విళ్లై భార్యల గుంపు, వారికి సమర్పించున్ ధనంబెల్ల గా
వళ్లన్, బంటలబట్టి నీకు మరి కప్పం బేను చెల్లించెదన్ ॥ 19

శాంతించెన్ సుల్తానును
శాంతింపక యేమిచేయుజను; సహజపరా
క్రాంతి సమాక్రాంతము సా
మంతుండ నటంచు జెప్పు, మరియు శివాజీ ! 20

అంచతెక్కల పైడియంచు లాడినయట్లు
వరిపైరుకంకులు తిరుగులాడె
తెల్లమొయిళ్ల చివళ్లాగినట్లుగా
హల్లీసకము లాడె రెల్లుపూలు
నగము మై వదలును స్వామికన్నట్లుగా
శైవాలినీశ్రేణి సన్నగిల్లె
అప్సరస్త్రీల వక్రాపాంగములపోలె
నార్ద్రత నెఱపెఁ దెల్లవిసెపూలు
చందమామ కరగి జాలువారినయట్లు
గిలుబులాడె వెన్నెలల పడియలు
చేసికొన్నవట్లు చేసుక చెఱువులు
కయ్యలూనిపోవఁగాఁ దొడంగె 21

గోరంటాకులలోని యెట్టనలు కన్గొన్నట్టి కాంతాళి శ్మం
గారాభ్యాస విచిత్ర మిద్ధివలెఁ బ్రాక్పండం బుషఃకాల సం
ధ్యారాగంబులు నేర్చె, మేఘములు పో నచ్చో శివాజీ యశః
ప్రారంభంబులు నంకురించిన వుదారన్ నిత్యమల్లుల్ బలెన్ 22

కొండనయన్న పేరుగల కోట యొకానొకడుండె, దాన ను
ద్దండులు పారసీకభటతండము లుండును, దాని గెల్వనో
పండెవడేని, దానిని శివాజి వరించెన, అద్ది చేతిలో
నుండిన సర్వసంపదయు నుండెన యుండినవాని చేతిలో 23

మొగి నాల్గైదు తరాలక్రిందట మతంబుం బుచ్చుకొన్నట్టి వా
రుగ, నీలోపునఁ బుచ్చుకోనయినవారుం బూర్వ హిందూమతం
బగు సంస్కారము పోద, యారబులఁ బర్ష్యాదేశముల్ వారి హే
చ్ఛగ రప్పించెద రీ ధరన్ నిలుపుకో సుల్తాను లెల్లప్పుడున్ 24

ఆగతి పారసీయులును నారబు లచ్చటఁ దిండిలేక, యిం
దేగతి కాగ, యిచ్చటనె యిండ్లుగ నుండినవారు కొందఱున్,
ప్రోగులు చేసికొంచు ధనమున్ మరలం దమ దేశమేగ లో
లో గణియించు కొందఱును, లోభులు లాభమె యెంచువారుగా 25

ఆరబు పారసీకులను – నారబు పచ్చి కసాయివాడు నుం,
బారసికుండు నాగరక భావము గుండియలోన నెచ్చటో
తేరినవాడు, కొఁడన పటిత్వము గల్గినవాడు పైడి చే
కూరిన యంత కూర్చికొని కోరు స్వదేశము పారసీకుఁడై 26

త్రేనిచి యావులించినను బ్రేవులు లెక్కఁడగల్గినట్టి వా
డైన శివాజి, చాటుకబురంపెను వానికి, 'నీవు కోట స్వా
ధీనము సేయు మాకును, పదింబది మూడగుపుట్లపైడి నీ
కైనను చేతనున్న'దన, నాతడు మెత్తబడెన్ గ్రమంబుగన్ 27

కొందఱు 'చెల్మికాండ్రగుచుఁ, గొందఱు నాటకమాడువారలై,
కొందఱునున్ ఫకీరులయి కొండనదుర్గము నిండిపోవగా,
ఎందున కేగెనో తెలియ, దెప్పుడు పోయె ఖిలావజీరు, దు
ర్గేందిరయున్ శివాజి వశమేచెఁ దురుష్కులు పారిపోవగా 28

తలపెడఁ దమ్మిపూవులనుఁ దాల్చిన స్వామియు, నమ్మవారు నీ
తలపెడ గొబ్బిపూవులను దాల్చిన, క్రోల్చిన వేల్పుటేటి గా
లులు కలఁబోసె నాలుకలలో విసమూదిన పాములై శివా
జి లలితకీర్తి నొప్పి యనిచేయక ప్రాణముతీయు వెల్లుగా 29

కమలి బిజాపురంబు నధికారులు కాదన నేననన్, మదిం
తెమలక కుమ్మపెట్టిన మతిం కుములంగ, శివాజి కీరుతుల్
గమగమ వెల్లవెన్నెలలు గాసినవో లవలీ లతాగ్రముల్
తమకముఁబొందెచో కలువ తారుపుకత్తెల తీరుపుంబడిన్ 30

జాగీర్దారొ స్వతంత్రుడో తెలియ, దొబాబద్ధ కి ర్త్యధ్వమం
దే గుండెంగల దెట్టిదో తెలియదాయెన్ గాని న్యాయ్యాధ్వమం
దాగూబంధురు డన్న దొక్కటె సదాభ్యాసంబుగా బొల్చు బో
సాగున్ పంటలు కప్పముల్ విరివిగా సైన్యంబు దుర్గంబులున్ 31

అరబులు పారసీలు మునుపట్టుల హిందువులన్నచో దిర
స్కరణము చేయబోవ, రధికారముచేయరు, నూళ్ళపోయి దో
చరు, తగులబెట్టరు, వెసన్ స్వమతం బధికంబటంచు జె
ప్పరును, శివాజి తీవ్ర కరవాల కృపాపరిహీణ ధారచే 32

న్యాయం బొక్కడె చెప్పగావలయునన్నన్ జేయనౌనా శివా
జీ యొక్కండె యటన్న యర్థము వచించెన్ దద్యశఃకాంతి, గా
ధాయోగ్యంబగు దచ్చరిత్ర యనుచున్ ధాత్రీజనం బాడెబో,
ప్రాయోభారతధర్మరూప మనుచున్ బల్కొడె బ్రాహ్మోక్తులున్ 33

ఎల్లదాసానిపూ వెత్తిన జిలుగునా
నది కొండకూతు క్రీబెదవి మెరసె
వాకపూవుల తొలివాక జారినయట్లు
తల్లి చెక్కిలిపచ్చ వెల్లివిరిసె
నల్లగొగ్గెర ఆకులెల్ల రాలినయట్లు
ఆసురోక్తుల గొంతు లారిపోయె
నాగకేసరము పూసాగిన కాడనా
దల్లి నాసాలసన్నాళ మొప్పె
కలివెపూవువోలె గడు విమర్దనమున
సురభిళమ్ముగా యశోభరమ్ము
తెలతెగడవోలె నెలర పితంబు
రేచనంబుచేసె శ్రీ శివాజి 34

నరసంస్తుత్యము దుర్గ మున్నయది పూనాయెల్లలందున్, బురం
దర మన్నట్టిది, దాని నాయకుడు కాంతం జంపె దానుం జనెన్-
తిరుగం గోట పరంపరాగతము పైత్రీకంబునౌ నాస్తి ము
వ్వురు పుత్త్రుల్ ప్రతివాడు సోదరుల జంపున్ దుర్గకాంక్షామతిన్ 35

వరుసన్ మువ్వురునున్ స్వశక్తి వివరింపన్ జాబులంపన్, బిజా
పురి నిశ్శబ్దము వక్రరాజ్యమున వంపుల్ తీర వెన్నాళ్లకున్-
సరి తీర్మానములేక మువ్వురు నిరాశాభగ్నచిత్తుల్ వరిం
చిరి తావచ్చిన మధ్యవర్తిని శివాజీ నాజిచండారుకున్ 36

తొలుతన్ తాను శివాజి దుర్గమునయందున్ స్వీయమౌ సేనఁ గం
పిలు నంతఃకరణీయమున్ నెఱప నించెన్, మధ్యవర్తిత్వపున్
విలువన్ నాటఁగఁ దాను పోయి మరి చెప్పెన్, వార్వినన్ లేద, యీ
వలఁ దాఁ జెప్పగనేల? అందుకని యవ్వార్ధిష్టులుం జూడగన్ 37

వారి మువ్వురందుఁ బ్రతివాడు తక్కిన
వారిఁ జంపదలచువాడె చూడ
పనికిరాని మధ్యవర్తిత్వ మేటికిఁ
గోటకింక వచ్చెఁ జేటువేళ 38

ఒక మధ్యవర్తియంచుండె నన్నది లేక,
సుల్తాను కలడన్న చూపులేక,
తమ్ములిద్దఱు కూడి, తమ యన్నను రహస్య
విధమున జెక్కలు విరిచికట్టి
చెఱలోన నుంచిన స్థితి యెటింగి, శివాజి
కోటప్రక్కన తరంగాటనమున
హల్లీసకములాడు కల్లోలమగు నదిఁ
దానమాడగఁ బోయి తాను వారు
నీటివెలికివచ్చి కోటవంకం జూడ
దానిమీద లేదు తమ పతాక
కోటకడకుఁ బోవఁ గోట శివాజీ వ
శాన నుండెఁ దాము * శాద్వలముగ 39

---

39 పద్యము * శాద్వలము = పచ్చిగడ్డి.

రాజపురందరు డయ్యె శి
వాజీ వారికిని మూడు ప్రాంతము లిచ్చెన్
రాజాంశలు లేని భవ
ద్రాజత్వము దేశమున కపాయం బనుచున్ 40

ఒక చక్రంబు చలించె శ్రీ నడుమగా, వ్యూహంబుగా, రేఖ రే
ఖకు మధ్యంబున సర్వదైవములుగా, గార్తస్వరాభంబుగా
కకుబంతంబులు చాలనట్లుగ, మనఃకంజాత సంజాతమై,
చికురంబుల్ చెరలాడు మోముగ శివాజీ భ్రూయుగాంతస్థలిన్ 41

[1]నిదురం చింత యెఱుంగరానిది, * హిమాసీపర్వతోపాంత కే
శిదరీ సాదర పాదపంకజ సదా లీలాచలన్నూపుర
చ్ఛద నిస్వానముగాగ, నంత వినిపించన్‌రాక విన్పించిన
ట్టిదిగా నిక్కముగా(గ విన్పడనియట్లైయె శివాజీ మదిన్ 42

కదలాడున్ మెదలాడు లోన నెదియో కాంతిప్రభారేఖ, దా
నదియుం దానయినట్లు కాద యనినట్టై, సర్వదుర్గాధి సం
పద స్త్రీరూపము తాల్చి తన్ను వరియింపన్‌గా భుజాంసంబు * కే
శిదర స్పృ * క్సుషమా పరంపరగ హాళిం బుష్పమాలన్ వలెన్ 43

వడిగ బిజాపురంబున నవాబు రుజాగ్రసితాంగుడైచనం,
బడమటితీరమందునను బారుగ(దీర్చినయట్టి దుర్గముల్
వడివడి(బట్టికొంచును శివాజి * రమాజిర రంగవల్లులై
కడు నెసలారినట్లు తన కాపున భద్రముగాగ నుంచుచున్ 44

42వ పద్యము - * హిమానీ పర్వత + ఉపాంత + కేదరీ = హిమాలయ సమీప
ముదలి ఆటలాడుకొను గుహలు.

1 ఇది శివాజీయొక్క యింకొక యనుభూతి.

43వ పద్యము - * కేశిదరస్పృక్ = ఆటలయందు కొంచెముగా తాకుచున్న;
* సుషమా పరంపర = కాంతుల వరుస.

44వ పద్యము - * రమాజిర రంగవల్లులు = లక్ష్మీదేవి వాకిటి ముగ్గులు

అరయగ బీతభూమి గలవన్నియు బశ్చిమతీర దుర్గముల్
గురుతరశక్తిచే గెలిచికొంచును వచ్చినయంతలో, బురం
దరు వరియించినట్లుగను దా నవలక్ష్మి చెలంగెబో హృదం
తరమునసున్న దేదియె కనంబడరానిది వెంటనంటగా 45

తురకలదండు వచ్చినను దోతురు పూర్వము పల్లెలం బరం
పరగ దహించుకొం, చిపుడు వచ్చిన జొత్తురు చత్తురున్ మృతిం
బొరసినవారి గోతులను బూడ్చరు మంటలలోన మాడ్చి క
త్తెర యిడినట్లు పార్శ్వములఁ ద్రెంచుచు గొంతుకలందు ద్రుంచుచున్ 46

కర్మముగాగనైన యెదఁ గ్రాంతియు శాంతియుగాగ నేచు హృ
త్కర్మము హేతువేమొ, తులజాపురి కేగి శివాజి దేవతా
దర్శన మాచరింప, నెడఁదన్ బెడఁదన్ దొలగించి ధీపరా
మర్శముగాగఁ బొందెను శమంబు రహస్య మెటింగినట్లుగా 47

తల్లి నవ్వులు చమత్కార దృశాంత వ
ల్లీ పురస్కార * హల్లీసకములు
సృష్టిస్థితిలయాంత శేఖరీభూత నా
రీభావ హస్తి పారిప్లవములు
లోకపావన కళా లోకాయతన హరి
మధువ చారిత హస్తి మల్లకములు
సంశయగ్రస్త దుష్టజనాళి ధీరోగ
హరణక * హింగు నిర్యాసకములు
శ్రీ శివాజీ హృదంతరసీమయందు
నెలకొని హారంగు జిలుగు వెన్నెలలు కాసె
[1]'నింక ముందున్నయవి పద నిలువఁబోకు
వెనుక నేనుంటి'నను కలధ్వనులు మ్రోసె 48

43, 45 పద్యాలు - శివాజీ అనుభూతి.

47వ పద్యము - * హల్లీసకము = నాట్యము;
హస్తిపారిప్లవము = ఐరావతము
హింగునిర్యాపకము = ఇంగువచెట్టు బంక;

48వ పద్యము - [1] శివాజీ అనుభూతి పెరుగుచున్నది.

క్రొత్తగాగను బట్టుకొన్నవి కోటలు
మొదటి పన్నులు బిజాపురము చేరె
క్రొత్త సైనికులును క్రొత్త యుద్యోగులు
జీతాలు భత్యాలు నాతములును
కొందనపతి తీసికొని లంచమును మూడు
పుట్ల పైడిని వాడు పోయినాడు
క్రొత్త కోటలు పట్టుకొంటకు వ్యయమయ్యె
బక్కయైపోయెను బొక్కసంబు
సగము గుర్రపుదండు మాసంబు జీత
గాండ్రు వారును, దినవెచ్చగాండ్రు వారు,
వారి గుర్రాలతో వచ్చువారు వారి
కెప్పటికి నప్పుడే ధన మీయవలయు

కల్యాణి నామ దుర్గంబు దుర్గంబు త
త్ప్రాంతంబు సస్యంబు వర్తకంపు
తలముంచికోలు పన్నులు తెచ్చు నెలనెల
బంటలలో జెప్ప బనియె లేదు
మూణ్ణెల్ల కొకసారి పుట్ల పైడియు వెండి
పన్ను బిజాపురి పంపుచుండు
దుర్గాధిపతి సేనతో గుర్రములమోద
నిరుకు కొండల లోయ వరుసదారి

సేన గడితేరినట్టి వజీరు పిండు
పిండిన రసమ్ము రానట్టి గండురాలు
పారసీకు లరబ్బులు వానయన్న
వారికిని భీతి, యెండు డిబ్బల జనమ్ము 2

మిన్నులో జీరగా సన్న మబ్బని లేదు
యుర్వీధరము లిట్లె యుబుమదొడగె
సన్నని గాలిగా సాగినయది లేద
బుంగలతో బడబోసె నీళ్లు
పర్వతాధ్వము సన్నబాట యిర్వంకల
బండలతో మూయబడియె, నంత
కోసినయట్లున్న కొండల ప్రక్కలు
వెస నెగబ్రాకగా వీలులేదు

విరిగిపోయిన కత్తులు, వెలికిలబడు
దేహములు, కాళ్లుచేతులు దెబ్బతిన్న
బంటులును, తల లొడళులు బగిలియున్న
గుట్టములతోడ సైన్యంబు బిట్టబిగిసె 3

ఇద్ది ప్రస్తుతమైన ఇబ్బంది మాసెను
కళ్యాణ దుర్గంబె కరమునందు
లేనిచో నెలనెలలైన జీతాల్లేవు
సంతృప్తి పొందిన సైనికులును
నశ్వదళంబు కళ్యాణిపై నురికెన
యూపిరి తీసికోకుండ నరులు
చినుగుగుడ్డలతోడ(జేరె బిజాపురి
యనద కళ్యాణదుర్గాధిపతియు

అల బిజాపురి యంటుకొన్నట్టులయ్యె
సైన్యపతుల యెడందలు జారిపోయె
మొగములందున నెత్తురుబొట్టు లేదు
మరియు సుల్తాను భగ్గున మండిపోయె

'తోడనే యరుదెంచి దోచికొన్న ధనంబు
కళ్యాణదుర్గంబు కాళ్గముందు
సుల్తానుకడ నుంచి తొల్త ఆపై(జెప్పి
కోనున్నయెడ(జెప్పికోనువలయు
వెంటనే రావలె బీజపూరు శివాజి
వాని తండ్రిని చెఱలోన(బెట్టె
రాకున్నయెడ షహజీ కంఠముం గోసి
శిరమును వెస శివాజీకి(బంపు'

ప్రబల సైన్యంబు సైన్యాధిపతులు వాని
నెచట నున్నను బట్టి క్రకచ నికృత్త
తచ్ఛరీరంబుగా(జేయదలచి వార్త
వివరముగ శివాజీకి(బంపింప(బడియె

చీమ కుట్టదు శివాజీకి నీ వార్తచే
బిత్తమృతికిఁ తన హేతుత కుదురదు
కూడి బిజాపూరు గోల్కొండ రాజ్యాలు
సామంతరాజ్యాలు సామజపురి
కట షాజహాన్ కొడుకైన మురాద్రాజ
ప్రతినిధి అటఁబొందు వార్త లంపి
కొన్ని కోటలు పదికోట్ల రూక లొసంగ
నంతయు వ్యవహారమాడి తోన

పిత వదలిపెట్ట నాజ్ఞ పంపింపఁజేసె
నట శివాజీ తనంత రాజై షహాజిని
తనకును వదలిపెట్టఁదప్పినది కాదు
మది బిజాపురు సుల్తాను క్రమ్గిపోయి

ఆలోన హస్తిన యన్నదమ్ములమధ్య
రాజ్యాశ కళపెళఁ గ్రాఁగఁజొచ్చె
నీ సందున శివాజి యిత్తునన్నట్టి దు
ర్గమ్ములు ధనమును గదలలేదు
మరి మురాదు సమస్త మతములు నొక్కటే
యన్న భావములు కలట్టివాడు
చెట్టయౌ నౌరంగజేబుకు రాజ్యంబు
వచ్చేఁబో యీతడు పచ్చితురక

మరల బ్రాణమ్ములును బిజాపురమునకును
వచ్చె హస్తిన ధర పోగుపరచుకొంచు
నుండగ శివాజి యిచ్చట నెల్ల దుర్గ
ములును గట్టిగా నినుపకోటలుగఁ జేసె

పుంజుకొన్నది బిజాపురము స్వాతంత్ర్యమ్ము
నల శివాజీ ప్రశ్న యయ్యెయుండె
అతడు స్వతంత్రరాజాలేక జాగీరు
దారుడా, విప్లవకారుడా, ము
రాదు వాని స్వతంత్రరాజన్నయట్లుగా
జూచె, నౌరంగజేబ్భూపడట్లు,
మరల రెక్కొని బిజాపురము శివాజీకి
వార్త లంపించెను వచ్చి యతడు
కాను సుల్తానునకు సమాధానమొయ
వలయు దా దోచినట్టి కప్పమ్మునకును,
బలిసి కళ్యాణి దుర్గమ్ము పట్టికొన్న
దానికిని లేనిచో, శిక్ష తప్పదనుచు 8

మీ ధనంబంతయు మీ కిత్తునని చెప్పు
మరి యెప్డు మీకు సామంతుడనను
ఎవడైననేమి మీ కిచ్చెడు ధనమును
గప్పమ్ముగా జెల్లగట్టుచె కద
అది నేనె కట్టెదనను గప్పమేటికి
దోచితివన వారు దోచినట్టి
ధనమది న్యాయమౌ దారిని పన్నులు
కొనుచు వసూలు చేసినది కాదు

ప్రజల ధనమదెల్ల ప్రజల కిప్పించితి
నురక ప్రజలు పొగడుచుండిరి మిము
పాము చావదింత బడితెయు విఱుగదు
తీవ్రచర్య వలయు దీసికోగ 9

పూనాపురి శివాజిద్రైనట్టి దుర్గాన
గృహమున దేవి మూర్తి వెలయంగ
పరమభక్తి జిజియాబాయి శివాజీయు
నిచ్చ లర్పించెడు నిభృతమూర్తి
తులజాపురమునుండి మలకొండదొరగారి
అమ్మాయి తేజుతో నందుఁ జొచ్చె
చనుదెంచునంచుఁ దీసిన కాలువంబడి
యెగువ నదీవారి యెక్కినట్లు
ఇల్లు నిల్లంతయును సముత్ఫుల్లమయ్యె
విజయలక్ష్మి పరంపర విరిసినట్లు
జనని తాఁబూలసేవనా జనితమైన
* యక్షకర్దమ పరిమళ వ్యాప్తి సాగ 10

ఈ తాంబూలపు తావి పెల్లునుడులై యేతెంచి వీతెంచె, ర
ధ్యా తౌరుష్కుల క్రంతలందునను, సంధ్యా మధ్యరాత్రంబులన్,
చేతోమోదము పొంద హైందవజనుల్, చేతోవ్యధం బొంద ని
ద్దా తౌరుష్కులు స్వాధికార విభవాద్ధా వాక్య నిర్ధూతిగాన్ 11

అతనిని బట్టితెచ్చు నెవ, డాతని కిత్తును లక్షలంచు భూ
పతియు నవాబు చెప్పగఁ, గృపాణులు వందలు వేలు పోవగా
నత డెట నుండెనో తెలియ, దా చనినట్టిరు నెందుపోయినా
రో తెలియ, దీ బిజాపుర తురుష్కుల సందులు నిర్జనంబుగా 12

అకట బిజాపురిం గలుగునట్టిరు హైందవు లెట్టిరో, మఱా
యొకడు శివాజి యట్టిడని యూహ పొనర్చినవారు కాకులై
బికిరపు మూకలై వికిరపిండముసైతము మాలి కాన చె
ట్టు కొకడు పుట్ట కొక్కడు కడుం బ్రతివాడును తాను నొక్కఁడై 13

10వ పద్యము - * యక్షకర్దమము = తక్కోలము జాజికాయ మొదలగు సుగంధ
ద్రవ్యములతో నూరిన యుండ.

11వ పద్యము - * అద్ధా = ఆహా

పిన్న పిన్న దండులతోడ వీరులమని
పొడుచుకొనివచ్చువారిఁ బంపును నవాబు
కొండగుహల నెత్తురు చెర్వు లుండెనేమొ
వెలి కురికివచ్చు నెఱ్ఱని బిందువులుగ 14

జారిన నల్లమబ్బు మలుసంజను నెత్తురు డోకులెత్తఁ, గం
జారియు వైద్యుడై వమన మాపెను, మిన్నును పాలిపోయి ని
ద్దా రుజ క్రమ్మ నల్లజలదంబును వెజ్జయి నెత్రుపట్టి మే
నారయ నల్పుతిర్గినదనం బొనరించెఁ గృతజ్ఞతా పిమై 15

ఎంతవరకును గ్రహియించుటే, వితరణ
మెఱుగనట్టి తురుష్కుల యెడదలందు
విడుదలై నట్టి నెత్తురు విధముగాఁగ
కన్నులందున జేగురుల్ కానిపించు 16

ఇట్టుల కాదటంచు మదినెంచి నవాబును వాని మంత్రులున్,
గట్టిగఁ జేయగావలయుగాని యితండును లొంగ డీతనిం
బట్టుకొనంగ యత్నమును బంధురముం బొనరింతమంచు, న
టీట్టులగాని యొక్కనిని నెంచిరి వంచనురాని వీరునిన్ 17

సుల్తాన్ భార్యకు సోదరుం డొకరు దఫ్దుల్ఖాను నాముండు గుం
డెల్తీయంగల బంటు నాఫ్ఘనుడు నుండెన్, వాని వక్షస్థలిన్
కొల్తందీయగఁ గొల్తబద్దయును దగ్గున్, మోము చూడంగ గ
న్నుల్తేలంగ మెడెత్తి చూడవలె, మిన్నుం జూచు యత్నంబుగాన్ 18

వేని కర్మంబు కాలెనో వాని మెడను
గరమునుం బట్టు నజ్జలుఖాను, బ్రహ్మ
పట్టు తప్పించుకో సాధ్యపడ దెవనికి
కుంచుకొని కొండత్రాఁచు వీడొనుగలదొ? 19

వాఁడొక వ్యాఘ్రరాజమును, వాఁడొక భల్లుకరాజమున్, మరిన్
పోడిమివాడు వాఁడొక చమూపతి, వానిని గెల్వ నెవ్వడున్
లేడు, శివాజి నాత డవలీలగ లొంగనుదీయు, వానినిన్
వేడవలెన్ నవాబనుచు వేచుకయుండును వాఁడు నిచ్చలున్ 20

ఆతనితో శివాజి కలియన్వలె, నప్డు శివాజి వక్రముల్
నీతులు దొంగమాటలును నేర్పులు గోడను పిల్లివాటముల్
ప్రాఁతిగనయ్యు గుప్పిలికి రాడొక నెత్తురుచుక్కలేని మై
రీతియులేని ముద్దయి యరే యిది మున్ను శివాజియా యనన్ 21

అఫ్జలుఖానుతోడఁ బ్రియమాడి వచించె నవాబు, 'నీదు తా
రీ ఫ్జమకట్టినాడను, వరించితి నిన్ను శివాజి దున్మ, కా
లీ ఫ్జయవెట్టు ని'న్నని, * హలీకృతమై చను భ్రూయుగంబుగా-
నఫ్జలుఖాను డొప్పికొనె నాతనితో నొక లక్షసేనగా 22

అన్నియు బాగుగాఁ గలవ యఫ్జలుఖాను మరిన్ శివాజితో
నన్నల యెట్టులా కలియటన్నదియే మిగిలెన్, మఱొక్కటే
తిన్నగనై శివాజి యరుదెంచి నవాబును గాంచి వీరితో
నన్నియుఁ జెప్పికోవలయు నఫ్జలుఖానును మధ్యవర్తిగా ! 23

ఎన్న శివాజి యిష్టపడడేని బిజాపురిరాక, వాడు ర
మ్మన్న అదెట్టి చోటునకు నఫ్జలుఖా నరుదెంచు, నాతడై
కొన్నవి కోటలన్నియును గోరము, మా సరదారుగాగ మా
పన్నులు మాకుఁ గట్టవలెఁ, బత్రము వ్రాసి చరింపనోఁ గదా ! 24

ఇపుడు బిజాపురంబునకు, నెల్లియు హస్తిన కిట్లుగాక, యె
ల్లపుడు బిజాపురంబునకె యాతడు చెందినవాడు కావలెన్,
విపులముగాగ సంధియగుఁ బిమ్మట మా సరదా రతండు, పూ
ర్వపు గజపత్తనీపతి ముదాదు ప్రసంగము లేద యిచ్చటన్ 25

22వ పద్యము - * హలీకృతమై చను భ్రూయుగంబు = నాగలిగానైన కన్నుబొమలు

అతని యధీనమందుఁగల యన్నియుఁ గోటలు వానివే, స్వతం
త్రత యని యాతడింక నొక రాజ్యము పెట్టగ శక్తి చాల, దీ
క్షితి యొక రెండు రాజ్యములు చేసినఁ దేలిక గెల్వ హస్తినా
పతికిని, గాని మాకు మరి వానికి మేలగుఁ గాదె సంధియున్ 26

మా రాజ్యంబున నంత వీరుడనుచున్ మాకిప్డు కన్పించడున్
మా రాజ్యంబున నింతవాడు కలడో మా ధారుణిన్ గెల్వ రా
నే రాడెవ్వడు నీవు గెల్చినవి నీవే యుంచుకో కోటలన్
శ్రీ రాజిల్ల బిజాపురం బొకఁడు వర్ధిల్లున్ మహారాజ్యమై 27

నీ నియమంబులు చెప్పుమ
ఆ నియమంబులకు మాకు నంగీకృతియే
పూని మన కలసియుండుట
యే నిజముగ ముఖ్య మట్టి యేర్పాటు తగున్ 28

ఎనయన్ జాలడు నన్ను ధాత్రి నెవడే నెచ్చోట నేర్పాటు చే
సిన నచ్చోటికె పోదు పోవును శివాజీ గుండె యిర్వ్రక్కలై
యని యప్జల్ జులుమాడ వార్త గొనిపోనా యెవ్వనిం బంపనౌ
ననుచున్ బ్రాహ్మణు డొక్కరుండు తగుబో యంచున్ విచారించుచున్ ! 29

రెండు మతాలవా రుండిన నొకచోట
సాగి పరస్ప రాచారములను
చేయుచునుందురు క్షితిసురులై నను,
పాలకుల్ రెండవవార లయిన
అందరికిని భవిష్యత్తు కావలయును
గడు నా సికులకును గావలయును
దిట్ట బ్రాహ్మణుఁడు జ్యోతిష్కుఁడు నైనచో
వారల లోపలివాఁడె వాఁడు
క్షితిసురు లటన్నచో శివాజీకి గుండె
తాదృశుని భూమిసురుని వార్తాహరునిగ
పరగ వానికిఁ గలుగు దర్శనము నమ్మి
వాని, మనరొట్టెయును నేతిలోనఁ బడును 30

అట్టి యొక బ్రాహ్మణుం గొని-
అట్టె ముసల్మానుమతము నం దభిమానం
బుట్టి పడువానిఁ బంపిరి
పట్టి శివాజీకి రాయబారము సేయన్ 31

అల శివాజీ దుర్గ మది ప్రతాపగడంబు
పైన నెంతయు నెరాబాగ నుండు
కొండలు నడవులు గుహలు నల్దెనలందు
సేనకు మార్గంబుచేయుఁ దాను
అఫుజులుఖాను తానై యొక్కఁడే రాను
వలెఁ దోడుగాఁ దేనువచ్చు నొకని
నేనైన నొక్కఁడనే వత్తు నొక్కనిఁ
దోడుతెచ్చినను దెత్తు మతియొకని

సంధిమాటలు మాటాడఁ జక్కని స్థల
మఫుజులును సేన తేవచ్చు, నద్రిపైకి
వారు రాకూడ దిదియ నిబంధనమ్మ
పంపెదన యప్జలును గౌరవంబుచేసి 32

రాయబారమునకై బ్రాహ్మణుఁ బంపుట
మీదైన యెడఁద మర్యాద కలిమి
అప్జలుఖాను తానై యొక్కడై రాక
ప్రమ్మి నాయెద నమ్మకమ్ము కల్మి
కూడి నేనై పట్టుకొన్న కోట లివెల్ల
నీవియే యనుట మీ నీతి కలిమి

అఫుజులు ఖానెంతయైన సైన్యము తెచ్చి
క్రందేమి అది కొండక్రింద నుండు

తాను పంపిన యీ సమాధానమునకు
నా శివాజీయటన్న మహానుభావు ,
డని బిజాపురియంతయు నాడుకొనియె
క్రువ్వి రాణియు నప్జలు నవ్వుకొనగ 33

కుంభ నికుంభులన్ పదముగోటను జీల్చిన తల్లి, తత్సమా
రంభము లాక్ష యెర్రనయె ర క్తము చారలొ నేరరాద, కు
క్షింభరులైన యీ తురక సేనయుఁ దత్పతి త్రోవ చూచుచున్
శాంభవి తత్పురాకృత నిషాద విషాద కృతుల్ తలంచుచున్ 34

పెఅమతముల దైవంబుల
విఱుగం బొడువంగఁ దిట్ట విచ్చేసెడు మో
క్షరమ, యదెట్టిదొ దైవము,
తఱుగుం దలలట్లె వారి దైవమె వరుసన్ 35

అందరి దైవ మొక్కటియె అందరి దైవము కర్మరూపమే
విందుగ ధాత్రిలో ననుభవించుట తక్క మరేమికేమి లే
కొందఱు కర్మ లేద యనుకొందురు, లేదనుకొన్న నిచ్చటన్
విందులుకాక యీ యనుభవించుట దైవము చేయునా మరిన్ 36

లోపలి భావమీ వదుపులో నిడుకో భగవంతు సత్కృపన్
జేపడు నీకు శాంతియును జీవుని ముక్తియు, సర్వపాపముల్
దోపిడు లన్నిహింసలును ద్రోహములుం బొనరించి యొక్కడే
ఆ పరమున్ ఘటన్నయెడ, నాతఁడె నీకు మహోపకారియై 37

వాడును దైవమేల మగవాడయి యుండవలెన్, తలంచుచో
ఆడుది యేల కాదగదొ, ఆడుదియున్ మగవాడు కానిదై
ఆడుదియొఁచఁ బూరుషుడు నొచును పొల్చు మహస్సు, ధాత్రిలో
కూడిన పాపముల్ తొలపఁ, గూడిన మోక్షముకూడ నీయగా 38

ఈ యఘముల్ పొనరించినట్టివగు దుష్కృత్యంబు లెన్నో ధరి
త్రీ యోషానవ మానభంగములునున్ దేవాలయ ధ్వంసముల్
శ్రీయుక్తిం దులజాపురంబుననొ యా శ్రీశైలమందో * అభీ
కీ యానంబునఁ గాలిమంట తలకెక్కెన్ పాదముల్ వీడకన్ 39

39వ పద్యము - * అభీకీ = నిర్భీకురాలు

శాకంభరీ క్రోధ సంజ్వలత్పద లాక్ష
కంకేళి పూచిన కరణి నొప్పె
మాహేశ్వరీ సమున్మత్తాగ్ర పదలాక్ష
మందార సుమకాంతి చిందులాడె
భస్మాయుధా క్రుధా భరితోగ్ర పదలాక్ష
నవ జపారాగ సంతతి వహించె
నారాయణీ చోదనా వ్యగ్ర పదలాక్ష
కోకనదాభ లక్ష్మీకమయ్యె

కోరి పూజాగృహంబునఁ గూరుచున్న
శ్రీ శివాజీ హృదంతర సీమయందు
తల్లి పదలాక్ష కాంతు లుత్పుల్లములయి
అతని నేత్రాంచలంబులయందుఁ జేరె 40

రాజితధారమౌచు రిపురాజిని గుండియయందుఁ గ్రుచ్చ * నా
రాజి నొసంగెనంతట ధురామతియై తులజాపురీస్థలీ
భ్రాజితమూర్తి పెల్చన శివాజికి వే జయలక్ష్మికిచ్చు నీ
రాజనభూతధారము పరాజితదుర్జనప్రాణమోరమున్ 41

ఆలయకయే ప్రతాపగడమందలి నాలుగు దిక్కులన్, హిమా
చల దుహితృ ప్రభా కలిత సారస పాదగతంబు కుంకుమం
బులు వెదజల్లి, స్వీయము చమూతతి యద్రి గుహా సమస్త భూ
ముల వెస దాగియుండ, ఛలముంగొని క్రమ్మికొనంగఁ జెప్పుచున్ 42

ఎచ్చోటఁ బడిన నచ్చట
విచ్చలవిడిగా మహాగ్ని విహరించవలెన్
క్రచ్చర గడ్డియుఁ గట్టెలు
నిచ్చట మండునని చెప్ప నేమియు లేకన్ 43

41వ పద్యము - * నారాజి = కత్తి; నీరాజనభూతధారము = మంగళహారతి వంటి పదునుగలది.

చిమ్మనగొట్టాలు చిమ్మ నసృగ్వారి
ఘనబిందువులు పొద కట్టినట్లు
అఘ కృదుగ్రజనాళి హతదేహముల నెత్రు
రాసులు గూడలు వేసినట్లు
మొగి మంచుమలకూతు పూజార కుంకుమ
బుట్టలతో నొల్కఁబోసినట్లు
నెత్తురయిన చీర నీహారగిరిసుత
వేసారి మది నెండవేసినట్లు

మబ్బు క్రమ్మి యినుని మలుసంజ యెట్టిద
నాలు వచ్చె క్షాళనంబు కొఱకు
కూడియున్న కాంతి గుమిగూడికొని శివా
జీ మొగాన తిలక మేమొ యనఁగ 44

అపుజు లెఱుంగని దొరంగజే బెబిం
గినది శివాజీది గుణ మొకండు
కలదు, శివాజీ స్వకాయంబు మెలికలు
మెలికలుగాగను మెదపఁగలడు,
అంతటి మనిసియు వింతగాఁ బిట్టంత
కాగలడును దూఁకఁగలడు మరియు
నున్నచోటుననుండి కన్నును మూసిన
యంతలో నెంత దవ్వైనఁగాని,
నిఖిలగుణము లాంజనేయుని యవి మరి
యోగశక్తికూడ నొప్పియుండు
నమిత కోప మేచి భ్రమరాంబ తనయంశ
నిండియుండునట్లు నేడుగాని 45

తోడ రమ్మనియె బందూకుఖాననువాని
నఫుజులుఖాన్ దురూహల కొలంది
తెలియ నీ భారతదేశాన బందూకు
ఖానంతటి కటారికాడు లేడు
నియమమ్ము తొలఁగి బందీఖానుడు శివాజి
పైకి దూకిన నడ్డుపడెడు కొఱకు
తానాజితోఁగూడఁ దాను శివాజీయుఁ
జనె సంధి మాటాడు స్థలమునకును
చేసికొన్నట్టి నియమముల్ చెదరకుండ
వచ్చె నఫుజులుఖానన్న వార్త నిశ్చ
యంబును బొనర్చుకొని తాను నరిగె నటకు
నల శివాజీ ప్రతాపగడాగ్రభూమి 46

అంత శివాజి కన్పడినయంతన యఫ్జలు నవ్వి 'నీవు చె
ల్లింతుపు ప్రేలెడంతయును లేవును, దుర్గము లెల్లఁ బట్టి నీ
పంత' మటంచు గట్టి మెడపట్టును బట్టె, శివాజి ప్రాణముల్
గొంతున వచ్చి నిల్చె, నదిగో మెడ యుబ్బును తగ్గె నంతలో 47

పట్టు తప్పి పోయెఁ, బాముగా మెలికలు
తిరిగెఁబో శివాజి, తిరుగుఁబెంత
సేపు, ఖాను గుండె చీల్చుఁబెంతటిసేపు,
ఖాను పడియె నెత్రు క్రక్కుకొంచు 48

బందూఖాను శివాజి ప
యిం దూకఁగఁబోవు బెబ్బిగినే తానాజీ
బందూకుఖాను నాపెను
బందూ ఆపిన విధానఁ బడి యచ్చెరువై 49

తనకంఁబె నెవఁడు లేడను
కొనినది యీ ఖడ్గ విద్య కోపంబై, ఖా
నును దానాజీ నెదిరిచేఁ
గని తిరుగుట మృతియు నేకకాలం బయ్యెన్ 50

ప్రాణము పోవద యపుజులు
ఖానున 'కిది యెట్లు చేయగాఁ గల్గి'తనన్
తాను శివాజీ యిట్లనె
'నే నీ న్యాయంబులేమి యెంచితి ముందే 51

'ముంజేత దాఁచిన పులిగోళ్ళు జారిచి
యెడమచేవ్రేళ్ళకుఁ దొడుగుటయును
గుండెకు సూటిగా గ్రుచ్చుట లోతుగా
వీపునఁ దోనన వృశ్చికంపు
ఖడ్గాన బొమ్మునఁ గస్సున దూయుట
విడిపోయె నీ గుండెముడి యటంచు
నీ మెడపట్టుతో నా మేని ప్రాణాలు
గొంతులోపల వచ్చి కూరుచుండె
మెడనరాలు సడల్చితి మెడ వెడల్పు
సన్నపరచితి నీ పట్టు జారిపోయె'
అనిన నట వచ్చు తురకలు వినిరి దాని;
శ్రీ శివాజి శంఖధ్వని చేసెనంత 52

క్రమ్మెను చీకటుల్ కుధరరాజి గుహాంతర కాననంబులన్
క్రమ్మ శివాజి సైన్యమును గమ్మున వచ్చిన గాఢ శంఖరా
వమ్మది గుర్తుగా వెలికివచ్చి తురుష్కుల లక్ష సేన శీ
ఘ్రమ్ముగఁ జిత్రచిత్రములుగా వధియించిరి మంటఁబెట్టిరిన్ 53

భారతమందు నెల్లెడ శివాజి యనన్ వినినంత గుండె బే
జారయిపోయె నందఱకు, క్ష్మాపతు లందరి గుండె జార, నీ
హారగిరీంద్రకన్య పదమందలి నెత్తురు తగ్గి తల్లి * చాం
ద్రీరుచి మందహాస లహరీ నవరీతులు వెల్గు లెత్తగన్ 54

54వ పద్యము - * చాంద్రీరుచిమందహాస లహరీ నవరీతులు = వెన్నెలకాంతి వంటి చిరునవ్వు కాలువల క్రొత్తపద్ధతులు

శ్రీ గిలుబాడు వెన్నెలలు చిర్నగవుల్ తులజాపురీ హిమా
నీ గిరికన్యకా వదన నిర్గతముల్ జిజియా కరాంత శం
పా గతముల్ జపాదిగత మాఘ్యసుమాంచిత మాల నల్ల పూ
జా గృహమున్ శివాజికి దృశాసరసిన్ జను నర్ధహారమై 55

నాలై పొల్చిన పేటలం దొకటి మందారంపు బూవుల్ చల
ద్వల్లుశ్రీకము నేల రాలిపడె బాదంబందునం దేవికిన్
నాల్గుం దిక్కుల మూడుకాలముల మందారంబు కీర్తిప్రభల్
వెల్గెన్ దాని యశఃపరీమళము చెల్లెన్ మాలికాశ్రీ స్థితిన్ 56

ఎన్ని యాయుధములు నెన్ని ఫిరంగులు
నెన్ని గుర్రములును నెన్ని యేన్గు
లబ్బినవి శివాజి కఫుజులుఖాన్ దుర
హంక్రియా సమాప్తమైన బలము 57

ఎండల్ మండెను చండచండమునుగా నెలన్ బిజాపూర్ సలిన్-
మండన్ కొంపలు దేహముల్ మనసులున్ మధ్యాహ్నముల్గా నిశల్-
కొండల్చల్లగ నేచు బశ్చిమదిశా క్షోణీధరశ్రేణిపై
గుండెల్చల్లగనయ్యెబో గెలుపు గై కొన్నట్టి సైన్యాళికిన్ 58

పుంజుకొన్నది బిజాపురము కొలంది ది
నాలలో మరల సేనలను గూర్చి
అబిసీనియావీరుడౌ పిడీజోహారు
సేనానిగా బిట్టు చేసికొంచు
చిదికిపోయిన మహాసేనయైన బిజాపు
రంబు తాబోయి యాక్రమణచేయు
భావాన నటకేగి వ్యవహార మెట్టుల
నున్నదో తెలిసికో నూహచేసి
యల్పసైన్యంబుతో నేగె నట శివాజి
ధృతి శివాజి వచ్చినమాట తెలిసి వారు
నతని బట్టుకొనంగ ప్రయత్నపడగ
నెటిగి సర్వంబును శివాజి యింతనంత 59

చెడి తప్పించుక పారిపోవగ శివాజీ యల్పసైన్యంబుతో
బిడిజోహారును వేలసైన్యములతో వెంటాడుచుంబో, గడుం
గడు నీ యాపద తప్పిపోవగను 'రంగానా'యనం బొల్చి ము
ట్టడి కాగంగల దిట్టమైనదగు, గోటం జేరికో, బర్వుచున్ 60

ఒక లాభ మేమియనగా
కొకబికియగు నేటవాలు కొండలలో దా
రి కలిగి ఇరుకుగ, బోవలె,
బ్రకటిత రిపుసేన వెంట,బడి తరుమంగా 61

ఇరుకైన కొండత్రోవను
జొరకుండగ శత్రుసేన శూరు డెవండో
గిరిమార్గ మడ్డుకొనవలె
విరిసిన రిపుసేన నిల్వ,బెట్టగవలయున్ 62

తానై తోడుగ వందమంది గొని యేతచ్ఛూర కార్యంబు రం
గానా కోటకు నాయకుండయిన ఖడ్గప్రాణి బాజీప్రభుం
డైనన్ జేయగవచ్చె, జేరిన శతఘ్నీరావ మేతెంచు నీ
లోనన్ దాను శివాజియుం, దురక, గాలుంబెట్టనీ నంచునున్ 63

దీప్రభుజాబలుఁడు నతిధీకు,డు వైదికధర్మబుద్ధి బా
జీప్రభువెల్ల యీ తురకసేనలు రాజులు ధూర్తులున్ శివా
జీప్రభు ధర్మ వైదిక విశిష్టత నెంచుచు లోన ప్రాణముల్
కప్రము,గా నివేదనముగా, బొనరింపగ నిశ్చయించుచున్ 64

రెండువె పులనుండి దొరించి పెద
బంద లిరుకైనయట్టి యధ్వంబు మఱియు
నిరుకుగా, జేసి విడతలై యరుగుదెంచు
తురకదండుల నూరక నరుకుచుండ 65

సుషమామండల తోరణంబులుగ విచ్చుంగత్తులై యెండలున్
దృషదగ్రానల వహ్నిమాలికలు నర్తింపంగ, బై, గ్రింద * న
ద్రిషదుల్ వైదికధర్మ సైనికులు నర్తింపంగ, దేవీ క్రుధా
విషవల్లీ లయతాండవంబు జరిగెన్ విధ్వంసనాభీలమై 66

ఇట, దనసేన నెత్తురులవెట్టుల, బశ్చిమదిక్కు చేరె న
చ్చటనని యూహ నిశ్చయము చాలనియట్టి పిడీజొహారు త్రొ
క్కటపడుచుండ, జీకటులు క్రమ్మికవచ్చెడు నంతలోపలం
బెటిలి ఘెడేలుమంచు వినిపించె ఫిరంగుల మ్రోత దవ్వునన్ 67

అకట బాజీప్రభువు వంద నొకడు లేడు
* పిడీజొహార్శిష్టసేన ముందడుగు లేదు
తల్లిపద జపాపుష్పమై చెల్లె ప్రభువు
సరి నభూతోహి నచ భవిష్యతి యనంగ 68

పనలెసగన్ బిజాపురముపైకిని దాను శివాజి పోవగా,
దనర బిజాపురంబును ప్రతాపగడంబున పైకినెత్తగా,
దన తనదౌ బలంబదియు, దక్కువ తక్కువ యంచెటింగి యం
తన తనలోన సర్దుకొనె, దానుగ, దానుగ, దృప్తి పొందుచున్ 69

66వ పద్యము - * అద్రిషదుల్ = కొండలయందుండువారు
68వ పద్యము - * పిడీజొహార్ + శిష్టసేన = పిడీజొహారుయొక్క మిగిలిన సైనికులు

సాధు హైందవరాజ్య సంస్థాపన క్రియా

వ్యవహారరవి దక్షిణాయనంబు
నరిగించి యుత్తరాయణము ప్రవేశించె,
నౌరంగజేబు దుర్వారబలుడు
నాతనికి శివాజియన్నను భీతి యు
న్నది గుండెలోన మంధరముగాఁగ,
నేరు నెఱుంగర, యౌరంగజేబన్న
బ్రహ్మాండమగు చమూపతియు నగుట
మది శివాజీనిఁ దనకు సామంతుఁడుగను
జేసికోవలె, మరి శివాజీ యొరుగడు,
రాజపుత్రులు కలర, యౌరంగజేబు
వద్ద నితఁ డట్టులే యుండవచ్చుననుచు 1

ఇది యెల్లఁ దురకరాజ్యము
ప్రదరమువలె నొక్క భరతరాజ్యంబున్నన్
మది ప్రక్కలించు నతనికి
నిదియొక కారణము పోవనీ పొమ్మనగన్ 2

పనవి షయిష్టఖా ననెడువాని మహాచము విచ్చి పంపె, ద
క్షిణము శివాజినుండి తొలగింపఁగ, నాతఁడు తీవ్రభానుడై,
యనయము మండు గ్రీష్మఋతువై చనినంతటిమేర మంటబె
ట్టెను, మరియున్ మరిన్ బటకుటీరములన్నియు భస్మమై చనన్ 3

పూనా దుర్గము చేరి పట్టుకొనియెం బూనాను భద్రంబుగా
నానా దిక్కులు చేసె, నంతటను వానల్ వచ్చె, భూభృత్సతా
భ్యా నిర్వ్యాజ మహాంధకారములుగాఁ బొల్చెన్ దిశల్, తత్క్రోధా
స్థానంబై చను కంటివెల్గులుగ వర్షంబుల్ విజృంభించుచున్ 4

రాతిరియుం బవల్ తెరపిరాని యిరుల్ భరియింపరాని ధా
త్రీతల పంకమున్ దిగినదిం బద మెత్తగరాని యూబిగా,
భీతిగొనెన్ జమూవితతి భీతియె లేదు షయిష్టఖానుకున్
భీతియునున్ విచారమును బెద్దయు శ్రద్ధయుఁ గూడియుండగా 5

విత్తు లేకయుండ వృక్షంబు చేసెన
యైంద్రజాలికుండు నగు శివాజి
యన్న భీతి యుండె యౌరంగజేబుకు
చెడి షయిష్టఖాను జీతకాడు 6

హంసల్ పోయెను మానసంబునకు * మేఘాంతఃపయోభీఁ, దుకా
రాం సంగీతము వచ్చె హంసలకుమా రచ్చోటఁ బూనాపురిన్
శంసాబుద్ధి శివాజి శత్రువుల సంస్థానంబునందేన్ దుకా
రాం సంగీతమటన్నఁ బోయివిను జిత్రంబైన రూపంబుతో 7

తన భటులు తోడవత్తురు
తనతో ముగ్గురు, మటియుఁ దనతోడం దే
లనుగలరు, తేల్చనుంగల
రనితరసాధ్యక్రియా మహాంబుధి జలముల్/ 8

7వ పద్యము . * మేఘాంతఃపయోభి = మేఘాలలోనున్న నీటి భయముచేత

ప్రతివాఁడు సహస్రాక్షుఁడు
ప్రతివాఁడు విచిత్రముగను స్వాకృతియు నిరా
కృతి సాకృతి యింకెవ్వడో
యితఁ డితఁడని చెప్పుటకును నెవ్వడు చాలున్ 9

తన చిన్నప్ప శివాజియున్న గృహమే తానున్న యీ యిల్లు భా
నున, కాయింట శివాజి గోడలు గదుల్ నూళ్ళొన్న సర్వంబుగా
తన యెల్లం బడఁబోసినట్లుగనునై, తా నింగి పిడ్గుల్ ఘనా
ఘనముల్ పూర్వము పీల్చికొన్న జలధుల్‌గా క్రుమ్మరించెన్ వడిన్ 10

ఎవ్వరో గోడ త్రవ్వినా, రెవరొగాని
లోపలికి వచ్చినారును, లోనివారిఁ
జంపుచున్నారు రోదనస్వనము వాన
హోరులో వినంబడలేద వారు చనిరి 11

నరుకబడెం గుడికేలునఁ
బొరిపొరిని షయిష్టఖాను బొట్టనవ్రేల్మె
త్తురు కారుచుండెఁ, గట్టుం
దొరయకమును సన్నసన్న తోగులుగాఁగన్ 12

ఆనా డజ్జలు గుండె చీల్చుట భుజావ్యాపార మాశ్చర్యమై,
ఈనా డీతనిదైన వ్రేల్మరకు లెంతే నింద్రజాలంబునై,
వానిం జూడగ * వానలుంగిడులు లేవా వానికిన్ వాని తో
డై నూదోసగువారికిన్ గెలువ నీడై లేరొ క్ష్మ వానికిన్ 13

కత్తిం బట్టగ గుండు దూయగ నయోగ్యంబైన హస్తంబుతో
తొత్తై చన్న 'షయిష్ట' హస్తినకు రాఁ ద్రోలంబడెన్ జిత్తుగా
బత్తిన్ భీతిని జత్తవిత్తుగనునై * పారీంద్రముల్ నక్కలై
నెత్తం బాతనిపేర నొడ్డుచును బందెంబాడినా రెచ్చటన్ 14

13వ పద్యము - * వానలుంగిడులు = వానలు + ఉంగిడులు; ఉంగిడి = ఒక వశువ్యాధి;
నూదోస = నూగుదోస

14వ పద్యము - * పారీంద్రములు = సింహములు

చాలినయంతయయ్యెఁ, దులజాపురియందున వేఁబు చోట్ల శ్రీ
శైలమునందునన్ నిలచు సర్వజగన్నిలయాకృతిన్ సదా
ఖేలన మాపి, వట్టిదగుఁ గేవలమూర్తిగ నాగిపోవు శాం
తాలసమూర్తియో మరియు నచ్చట నచ్చట సాగనిచ్చుటో 15

తన సంకల్పమె ముఖ్యమౌ జననికిన్, ధాత్రీమహాసృష్టి సా
గనుజేయున్ దెగ రెచ్చిపోయినను వీఁగంజేయుచున్, సాగవీఁ
గను హేతుత్వము సన్నసన్నదియుగాఁ గల్పించు బుల్పించుఁ దో
ప నెదో దాచినయట్లు గుప్పిలిని విప్పన్ శూన్యమై తోఁచగన్ 16

దైవమ్ము నాల్గు విధములు
దైవము తాఁ జిత్స్వరూప ధారియె తొలుతన్
దైవము మానవ నిర్మిత
మై వెలసిన మూర్తి రెండు, మంత్రము మూఁడై 17

తన యంశ మనుజులందున
నినిచినయది నాల్గు తాను నిండి తన కృతిం
బొనరింపఁ జేయు నంతకె
* తన దాతఁడు వాని కర్మ తక్కిన దెల్లన్ 18

ఐదవది లెక్కలోనికి రాదు మనకు
దాని నవతార మందురు దైవ మచట
నిండి కర్మనుజేయు మానిసులఁ బోలె
నంశయయ్యె శివాజీ నగాత్మసుతకు 19

జయసింహుండని రాజపుత్త్రుడు మహాశౌర్యుండు, నౌరంగజే
బు యశఃకారణమైన సైన్యపతి వే పూజించి పంపెన్ మరిన్
జయముంగైకొని నీవ వత్తువని పాచ్చా క్రూరమత్తేభముల్
హయముల్ పెద్ద ఫిరంగులున్ భటులు తీవ్రార్భుల్ విడంబింపఁగన్ 20

18వ పద్యము * తన దాతఁడు = తనది + ఆతఁడు

ఆతడు వృద్ధుడున్, మరియు హైందవుఁ డుగ్రసమీకనీతియున్,
నీతిమెయిన్ శివాజి 'యవనీతలమంతయుఁ బాడుచేసినా
రీ తురకల్, మతంబును హరించిరి, భూప్రజయెల్ల గౌరవా
పేతముగాఁ, దినం జనులు పిండియు రొట్టెయు లేకయుండగా 21

'మనము మనము కలసినచో
మన మతమును నిల్వవచ్చు మన దేశమ్మున్
మనది మనది కావచ్చును
మన యనునది మొదలు జీవమార్గమునందున్' 22

అన జయసింహుఁ డాడె 'నిజమాడితి ధర్మము, కాని వాని వా
హిని యది యేడుసంద్రములు, నీవన పెద్దది చెర్వు, నేననన్
చినపడియన్, బయోధి పుడిసిళ్లనుబట్టుట నేను పైన ద్రో
హి నగుటయున్ భవిష్యమున నేమయిపోదునొ యెట్టిజన్మలో 23

'ఎంచిన నాకుఁ దోచినది యియ్యది – సంధిని జేసికొమ్ము త
ప్పించుక వెక్కిరించవలె వీరుడ వీవును, నీకునైన నీ
వెంచిన గౌరవమ్ము నొకయింతయుఁ దగ్గక నేను చూచెదన్,
పంచెద నిన్ను నీ జననివద్దకు సంధిని నిర్ణయింపగాన్' 24

తల్లియు నవ్వి యొప్పికొనె దక్షిణమందు బిజాపురంబు రా
నొల్లదు పైకి వచ్చునెడ నున్నది హస్తిన హస్తినాబలం
బెల్ల బిజాపురంబునకె యెద్దడి తక్కిన కోటలన్నియున్
మెల్లముగాఁగఁ దాను దృఢముం బొనరించున సూది దూరకన్ 25

ఇటువదియేడు కోటలవి యిచ్చెను హస్తినకున్ సఖిత్వమున్
నెఱపును పాదుషా నెఱపునే జయసింహుని పుత్రుఁడైన వా
* నఱకడ రామసింహుని గృహంబున నుండును దా శివాజి డ
గ్గఱిన పరాజయంబు తొలగంజను బ్రస్తుత సంధి హేతువై 26

---

26 వపద్యము - * అఱకడ = మెడ (వాని + అఱకడ = వానఱకడ)

ఔరంగజేబు సభాంతరంబున శివా
జీని గౌరవమని చేయలేదు
రామసింగిల్లు కారాగార మయ్యెను
కదలరాదును మది మెదలరాదు
అఫుజులుఖాన్ రొమ్మగలుచు వానిని
మరి షహిష్టును ప్రేలు నరకువాని
తురకమతంబు నెత్తురుగడ్డ యైనట్టి
నరు డెప్పుడైనను నమ్మగ లడె
కూడి తన సంధి జయసింహుతోడ గాని
కడగి యౌరంగజేబుతో గాదటంచు
నెఱిగిన శివాజి తానేమి యెఱుగనట్లు
సభకు వచ్చును బోవు నిశ్చలముగాగ 27

సామాన్యజనులలో స్థాన మేర్పాటుగా
జేయబడ్డ శివాజి చిన్నబోడు
కోపమ్ము రాదింత, కూర్చుండు నట్లనే
కదలక, సభయైన గదలిపోవు
రామసింహుని యింట రానీయ డొకమాట
రామసింహుడె లోన రక్తి లేడు
అతనిని జేయ బంధితునిగా పాదుషా
జయసింహునకు గోపసరజి గలుగు

ఇతని బంధింపవచ్చునా యెవరు వీని
ధృతి మృతిం బొందకుండ బంధింపగలరు
మారువేసాలతో నెంతమంది వీరు
లిటు గలరో, యేమి జరుగునో యెఱుగరాదు 28

రామసింహుని యిలుకంటె రాజసభయె
సిలుగుగానుండు నౌరంగజేబునకును
పచ్చిగోడిగ నిప్పును దెచ్చి కడలి
మిన్నయే తాను, లో దాచుకొన్నయట్లు 29

గున్నేన్గుంబలెఁ గూరుచున్నదిసరే, కూర్చున్నవాఁడంత కూ
ర్చున్నట్లే గగనంబులోఁ జనును, వచ్చున్ గుండెలోఁ గ త్తి గ్రు
చ్చున్నేర్వండెవ డెంత వేగమును గచ్చున్ విచ్చుగానౌ సభన్
తన్నో నన్నో యెవండు వేనినిబడిన్ దాన్ జచ్చునో చంపునో 30

ఇతనిని యుద్ధమందు వధియింపక సంధియొనర్చుటేల, దే
వత లొకవేయి యీమతమువారికి, నెవ్వరి రక్ష యున్నదో
యితనికి వెన్కఁ జంపుటకునేనియు సాధ్యముకాక యుండునో,
యితఁడొక యోగి యేమియన నేమగునో, దిగులొందుఁ బాదుషా 31

చలియుఁ జప్పుడు లే దాఱు నెలలు గడచె
నతనిఁగూరిచి భావించునదియె లేదు
దండిగ శివాజియని యొక్కరుండు గలఁడె
కలడు పూర్వము బానిసకానివాఁడు 32

పరిచారకులను మాత్రము
భరముగ నౌరంగజేబు వైపునలే రె
వ్వరును శివాజీవైపే
తురకలుసైతము శివాజితోడి జనంబే 33

అలవాటుగా స్నేహితుల యిండ్లకును వీర
కులము నిండ్లకుఁ గానుకలను బంపు
తురకలైననునరే దోర్బలశాలుల
కవి గాయకుల యిండ్లకడకుఁ బంపు
తొలినాళుల పరీక్ష మలినాళులను దగె
నార్నెలల్ తరువాత నపలె లేదు
పదిపదేనౌ పెద్ద పండ్లబుట్టలలోన
నొక బుట్టలోఁ గూరుచుండి తాను
కొడుకు నొకదానిలోపలఁ గూరుచుండ
బెట్టి జిజియాసుతుండు తప్పించుకొనుచుఁ
బోయె మూఁడవనాటికిఁ బుట్టెఁ దెలివి
గుర్తు రాడు వేసము మార్చికొను శివాజి 34

జిజియాబాయి పదాన ప్రాలి, 'యిదిగో శిక్షంతు నౌరంగజే
బు జులుంసేత' యటంచు కోటలెవియో పూర్వం బొసంగెన్ మరె
ల్ల జయింపందొడఁగెన్ * జపాకుసుమమాలా శ్రీ * గళాంకంబుగన్
జిజియాశీ స్తులజాపురీ గిరిసుతా శ్రీదృక్కులున్ వెంటరాన్ 35

తానాజీ మునుముందుగా సరిగెడున్, దానాజికిన్ దుర్గముల్
తోనందోన వశంపడెన్ గజపురీ దుర్బుద్ధికిం బంట లీ
లోనం దా జయసింహుడున్ మృతిగనెన్ లోలోన దుఃఖించుచున్
దా నీతిం దెలియండు లోననని సుల్తాన్ దుర్మతద్వేషియై 36

సామముగాక నిచ్చినవి సంధికి హస్తిన, కన్ని గెల్చె రెం
దే మిగిలెన్ శివాజియు మహీస్థలి గట్టిగఁ జేసె సర్వమం
దే మహి యెట్టిదైన మహి యేగతి నుండవలెన్ దధాగతిన్
ప్రామును లాడినట్లుగనె పాలనచేయుచు ధర్మమిట్లనన్ 37

35వ పద్యము - * జపాకుసుమమాల = జపాపుష్పములమాల కలది (దేవి పేరు);
* గళాంకంబు = మొదలోని నగ.

పండిన పంటయందుఁ దనవంతుగ నైదున రెండు పాళ్లుగా,
పండనిచోట పైసయును పన్నును గైకొనకుండు, భూప్రజా
తండముమోద నెట్టి సరదా ర్లధికారము చేయకుండ, నే
దుండగముం బొనర్పకయు, ద్రోహులు శిక్షకు బిట్టు పాల్పడన్ 38

తనదయిన కుటుంబంబునందున శివాజి
యన్న బిట్టభిమానమై యున్న కొంద
బేని గణించి, శివాజి పర్వెననుమాట
రాపిడికిఁ దేడెడంద నౌరంగజేబు 39

రోజునకును రెండు రొట్టెలు తినునట
అంత రొమ్ము మరియు నంత బలము
అంత తెలివి చెప్పనక్కరయే లేదు
నంత చురుకుఁదనము నంత ప్రజ్ఞ 40

ఎనమండుగురు మంత్రు లెనిమిది రాజ్యాంగ
శాఖలు మంత్రులు సాధుమతులు
ప్రాంతాలు దక్షిణాపథమెల్లఁ బదునాల్గు
ప్రాంతాధికారులు భద్రమతులు
గ్రామమ్ములును మూఁడు గ్రామమ్ములొక 'సుబా'
కరణమ్ములు పట్టేళ్లు క్రమమతులు
అయిదువందలుపైన నైదుపదుల్ నాల్గు
దుర్గాలు వీరులు దుర్గపతులు
జులుములే దొక్కచోటను చిలుములేదు
లంచములు లేవు, న్యాయమ్ము కంచె లేదు
సువ్యవస్థితమైనట్టి క్షోణిభరము
పాలనము చేయుచుండె శివాజి తాను 41

కాల్బలంబున నాయకము హవల్దారీ హ
జారియు పంచహజారి పదియు
నేబది వందయు నేనువందలమీద
సరనౌబతును సర్వసైన్యమంత్రి
పర్వతప్రాంతమ్ము వార్మావళీలును
నేచి కొంకణమున హెూటకరీలు
గుర్రపుదండులో(గూడ హవల్దార్లు
జుమలేర్సుబేదార్లు ఋణ్ణమతులు
కడు శిలేజార్లు బార్గిర్లుగా విభజన
గజములును ఫిరంగులును నౌకలధికార్లు
తా శివాజీయు విప్లవదారు కాడు
ధర్మధీశాలియైన భూధరుడుకాని

42

జులుముచేసెడువాని జుత్తును గొరిగింప,
లంచముల్ గొనువాని లాగిపొడువ,
మతము మారెడువాని మతము మార్పించెడు
వానిని 'నీ జన్మ బ్రహ్మ చేసె
బ్రహ్మకంటెను మీరు పరమవివేకులు
ధరమీ(దనుండగా(దగ'రటంచు
ప్రాణమ్ముతీయింప(, బరకాంతలను భర్తృ
హీనల(జెరిపెడువాని(బట్టి
కొంతవేయింప(, బదిమంది కూడు సభను
కఠినశిక్షల నిడు నధికారు లొప్ప
తా శివాజీయు విపవదారు కాడు
పరమ ధర్మాత్ముడైన భూపతియ కాని

43

తురక చదువులు మాన్పించె దొరతనంపు
సొంత చదువులు చదివింపఁజొచ్చెఁ బ్రజల
జన్మయె త్తినదానికి జన్మము క్తి
ఆత్మవిద్యలోనున్న రహస్యమెఱిగి 44

ఎండమావు లుద్యోగాలు. వృత్తులఁబడి
ప్రజలు తమ తమ బ్రదుకులు బ్రదుకవచ్చు
ప్రతి నరు డబద్ధమని లేక బ్రదికెనేని
అందఱు సమానులే పరమాత్మ యొకడె 45

జీవుడన్నంత భేదమ్ము చెందియుండె
గుడ్డతోఁ దుడ్చినంతన కురుపు పోదు
ఆత్మలాభంబుకొఱకు దురాత్ములెల్ల
మోసగింతురు సామాన్య భూప్రజలను 46

ధర్మదేవతారాజ్య మీ ధరణి, యెల్ల
క్ష్మోణియు సమర్థరామదాసుని వశంబు
తాను ప్రతినిధి సన్యాసి తాను పూను
క త్తిపై నిల్పుచున్నాడు క్ష్మాస్థలంబు 47

వట్టి విప్లవకారుడు దిట్టయోఁ గ
టారి కాడు కావచ్చు దుండగులఁ గలసి;
ధర్మసంస్థాపనార్థంబు ధర జనించు
పరమరాజ్యాంగవే త్త శివాజి యితఁడు 48

ధర్మమున విప్లవమున భేదం బెఱుఁగని
పాలసుం డన్నచో ననవచ్చుఁగాని
సర్వవేదాంతవే త్తయై జన్మచేత
నంశచేత శివాజి రాజయినవాఁడు 49

జస్వంతసింహుఁడన్ సైన్యాధిపతిఁ దన
పుత్రుని వీరుడౌ మోఅజీము
కొండంత సేనతో దండించుచు శివాజి
రంధిగాఁ గైకొని రండటంచుఁ
దాఁ బంపె నౌరంగజే బిదటిని శివా
జీయన్న వారు జేజే లిడుదురు
సంధిమాటల బదుల్ సరసాలుగా విని
సేనాపతి దిలేరుఖాను నంపె

వాడటన్నను వీరికిఁ బడదు, మొగలు
సేనలోపలఁ జినపెద్ద చీలికలయి
క్రూరమతియైనయట్టి దిలేరుఖాను
హస్తినకు నేగె దానితో స్వస్తియయ్యె 50

ఎన్న శహాజిఁతండ్రి నెదనెంచి బిజాపురి పంపె మూడు రెం
డున్నర లక్ష లిచ్చుచు వినూతన సంధికినై శివాజితో
మున్నుగఁ దండ్రిపాదముల మ్రొక్కి, బిజాపురి సంధి నాదరిం
చె న్నవచక్రవర్తి శివజీ నవజీవనమై బిజాపురిన్ 51

ఒక గోల్కొండ శివాజి పాదముల దాసోఽహమ్మనన్, దాని జో
లికి పోనీ యనుచున్ శివాజియును బోలే, దంత మాదన్న దా
ని కమాత్యుండయి మిత్రరాజ్యముగ మన్నింపించె నీ రెండు పే
రుకు రెండైన తురుష్కరాజ్యములు నూరుంబేరు లేకుండగన్ 52

విధుర కర్ణాట దక్షిణాపథములెల్లఁ
గత్తికొన చూపి వశములుగా నొనర్చె
నల శివాజి పేర్చెప్పిన నకట తురక
ల పసివాండ్రు గ్రుక్కపాల్దావకుండ 53

జిజియాబాయి కొకప్పుడు
నజితంబగు రెండుకోట లందున నొకఁడై
నిజదృష్టి నకృశించెను
గజిబిజిగా నెదుట సింహగడము విధూతిన్ 54

కొడుకును బిల్చి, 'కోటఁ గనుగొమ్ము పురందర మిద్ది ధర్మపుం
గడలికి రెండు దీవులు నఘుంబులు పేరినయట్లుగాగ పో
ల్చెడునవి కన్నులన్ నిదుర లేదు నిజఃబుగ రేపు ప్రొద్దునుం
బొడువకమున్న సింహగడమున్ గిరిరాజ కుమార్తె కి'మ్మనన్ 55

తానైన రెండు కత్తులఁ
దానో మొదటిది మరింకఁ దానాజీయో
యైనది కుమారు పెండిలి
లోనన్ విడి మరియు నింతలోఁ జనుదెంచెన్ 56

నడిరాత్రి కోటగోడకు
నుడు మెక్కెను కోటలోని కురికెను తలుపుం
గడియను దీసెను కోటకు
నొడయ డుదయభానుడంత నుగ్రుఁ డెదిరిచెన్ 57

అతడు వీరుడు ఖడ్గవిద్యాపయోధి
యతఁడు తానాజి యిద్దఱు హతులయ్యెరి
మరి గడము వచ్చినదియ సింహంబు పోయె
నని శివాజీయు పైకి లోనను బొగులఁగ 58

కదిసిన దుఃఖాగ్ని మెయిం
జెదరిన గుండియ శివాజి చీకాకునుగాఁ
గదలిన కదలికలోనన
నుదరి పురందరముకోట నుప్పని యూదెన్ 59

దుఃఖము వెంబడి వచ్చును
దుఃఖము, జిజియాయు మేను దొరగె శివా తే
జఃఖండమ్ము శివాజి వ
పుఃఖండ విరాగి తొలగఁబో బెఱలాషన్ 60

రాజగడమ్ము శివాజి పట్టాభిషే
కపుఁ బుణ్యభూమియై కాంతిమెరసె
ఛత్రపతి యటన్న శబ్దమ్ము చదలూదె
పూర్వరాజులు పూనఁబోని బిరుదు
మనసులో సన్యాసి మరియు శివాజి యౌ
చు, సమర్థరామదాసుది ధరిత్రి
తన కత్తిమొదఁ బాలనచేయుచున్నాడు
పీఠాధిపతులట్లు పృథ్వినెల్ల
నవ్వుచుం దల్లి కనిపించు నవ్వుచున్న
తల్లి తులజాపురములోని తల్లి కాదు
తల్లి వెదుక నారంభించెఁ దా శివాజి
తల్లి లోనుండి యూరక తరుమఁజొచ్చె 61





తన జీవితాంతంబునను జిట్టచివరి యే
డేండ్లు శివాజి తా నేగుచుండు
శ్రీశై లమునకును, సేవించు మల్లికా
ర్జును, భ్రమరాంబముందున వసించు,
తల్లి నవ్వులలోనఁ దానమాడుచునుండు
నొడ లెప్పుడునుగాని తుడిచికొనడు
తన్ను వెన్నాడుచునున్నట్టి నవ్వులు
నా భ్రమరాంబిక వని తెలిసెను

'ఇన్నినాళ్ళు నాకు నెఱుకచాలదు తల్లి!
కడు క్షమింపు'మనుచుఁ గత్తి దూసి
ఆత్మకంత మొసఁగ నంబికార్పణముగాఁ
దూగి తల్లి కత్తి లాగికొనియె

'హరియును హరుఁడు కాలాత్మకుల్ వారికిఁ
బట్ట దేమియుఁ గొలభావమయులు,
పరమతంబులవారు, పరరాజ్యములవారు
శిష్టధర్మము పాడుచేయునపుడు,
పెనఁగి కల్పించికొందును నేను, నీవంటి
వీరుఁడు జనియించు వేళఁ జూచి
వీరునిలోనఁ బ్రవేశించి మూలము
ట్టుగ దుష్టజనుల దుండగము లార్పఁ
నై న యంతచోట నై నంతకాలాన
మ్లేచ్ఛజనుల ర క్తలీనపాద
లాక్షగాఁ జరింతు లాఁచిన లాక్షా ప్ర
సాదనంబు చెలువ మూదినట్లు

'నన్నెఱిఁగిన హరిహరులే
నన్నెఱుఁగరు తక్కువారు నన్నెఱుఁగుటనన్
మిన్నెగురుట మన్ను తినుట
నన్నెఱుఁగుట నా ప్రసాదనమ్మునఁ గలిమిన్

'అవని సన్యాసి కిచ్ఛితి వదియ చాలు
క్షోణిపని బిట్టుగాఁ బెట్టుకోకుమింక
లలిత లలితామహాలోక లాలసా వి
లాస రమ్య పారావార లహరి వగుచు'

ప్రామిన మేనిబూదియ ధరాబహుజీవి జగచ్ఛలత్పరీ
ణామముగాగనై కరమునం దెలిబూదియ యాయుధంబుగా
బ్రామినుకుల్ విచిత్ర తనుభావముగా జనుదెంచు తల్లి సు
త్రాముని యేన్గుపై నిజ పదద్వయి మోపి సురాపగం బలెన్ 1

మే నగుపించకుండ బుధమిం జరియించెడు దల్లి క్షుద్రఘం
టా నినదంబు సన్న గగనంబున విన్పడుచున్న మూర్తియై
లూన సమస్తబంధమయి లోనన లోనన యేదొ చిన్న ఘం
టా నినదంబుగా నడచుటం బొనరించెడునట్టి తల్లియై 2

శాంభవి శంకరాద్వయ విశాల మహోమయమూర్తి తల్లి శా
కంభరి నాదు లోనెడద గాలిడుచున్న ఘణంఘణ ధ్వనిన్
కుంభనికుంభ రాక్షసుల గొంతులపై నిడు కాలి నూపురా
రంభ రవంబు నాదునెద రాగముతీయు సరస్వతీ గతిన్ 3

క్రమ్మిన కోపభావమునుగా నవుబో యమపాశ విష్ణు చ
క్రమ్ములు రుద్రశూలమును గైకొని వచ్చుచునుండె దల్లి సిం
హమ్మును హంసమున్ గలియుమాదిరి నుండిన వాహనమ్ముపై
చెమ్మలుదేరు నా నుదురు చెందిన తెల్లని వెల్లులోపలన్ 4

సోలుపులైన వాకిళుల సొంపులు దాటిన దూరదూర గ
ర్భాలయమందు గన్పడెడు నందియు ముందరనున్న లింగమై
హేల గరాంచలంబుల వహించిన శంఖము చక్రమైన యం
దాల గనింబలెన్ నుదురునన్ భ్రమరాంబిక చొచ్చిచూడగన్ 5

సవరణలు

పుట	పద్యము	పంక్తి	ఉన్నది	ఉండవలసినది
3	6	4	పల్లవితాచ్ఛ	పల్లలితాచ్ఛ
5	17	3	గట్టిది	గట్టిడి
7	25	4	జనఁణు	జనంబు
,,	26	3	మేల్మొల్పి	మేల్మొల్పి
9	32	2	దా	తా
10	37	4	చేసే	చేసె
11	43	3	తురుష్క	తురుష్క
12	50	1	సముద్ర్య	సముద్య
,,	51	1	స్తైనికు	స్తైనికు
14	60	4	బుత్త్వ	బుత్త్వ
19	11	2	నెప్పుడు	దెప్పుడు
21	20	2	యేమిచేయు	యేమిచేయ
22	30	1	నేనన్	నౌనన్
23	31	1	దశాబ్ధ	దాశాబ్ధ
,,	,,	,,	కీర్త్యధ్వమం	కీర్త్యధ్వమం
,,	32	2	తగులఁబెట్టరు	తగులంగఁబెట్టరు
,,	34	3	తొలి	తావి
,,	34	8	దల్లి	కాళి
29	5	5	నెంటనే	వెంటనే
33	19	2	కరమునుం	కరమునం
35	30	11	పరగ	సరవి
40	49	2	పెఱిగినే	పెఱిగెనే
43	64	1	బలుందు	బలుండు
48	20	3	పాచ్ఛా	పాద్షా
49	22	2	నిల్వవచ్చు	నిల్పవచ్చు
50	27	5	ఖాన్	ఖాను
52	37	3	తధాగతిన్	తథాగతిన్
56	53	4	పసివాండ్రు	పసివాండ్రును

ibef

REH121B189

SIVARPANAMU

Epic of Chatrapathi Shivaji's Spiritual Life

by

Sri Viswanadha Satyanarayana

Recipient of Gnana Peeth Award

PUBLISHERS :

Chatrapathi Shivaji

Rajyarohana Trisatabdi Samithi

Kesava Smaraka Vidyalaya,

NARAYANAGUDA, HYDERABAD - 500 001.

Rs. 4/-

మహేశ్వరపు ప్రభావతి

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	REH121B189
పుస్తకం పేరు	శివార్పణము
తారీఖు	30 November 2024
ముందు అట్ట	
వెనుక అట్ట	
మొత్తం పేజీలు	
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	
లేని పేజీలు	
తయారు చేసినది	
పేజీలు విడదీసినది	
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	

THASIN